# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

సంపుటి:13 సంచిక:193 శుక్రవారం డిసెంబర్ 06, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana




ఇందిరమ్మ రాజ్యం కాదు..
ప్రజలు తిరగబడే రోజు వస్తుంది : ఎమ్మెల్సీ కవిత



# ధాన్యం కొనుగోలులో ఒక్క రైతూ ఇబ్బంది పడకూడదు

## నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు : సీఎం చంద్రబాబు

-26 జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్
-పౌర సరఫరాల శాఖ ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష
-రాష్ట్రంలో ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
-ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు
-నేటికి 1.51 లక్షల మంది రైతులకు రూ.2,331 కోట్లు చెల్లింపులు
-గతేడాది ఈ సమయానికి 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ
-ఈ ఏడాది ఇప్పటికే 10.59 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుతో రికార్డు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ధాన్యం కొనుగోలులో రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదని, ఎక్కడా సమస్యలు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అధికారులు, ఉద్యోగులు నిర్లక్ష్యం, రైస్ మిల్లర్ల సహాయ నిరాకరణ వల్ల రైతులు ఇబ్బంది పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలు అమ్ముకోవడానికి ఎన్నిఇబ్బందులుపడ్డారో చూశామని, అందుకే ఈ సారి ధాన్యం కొనుగోళ్లలో సమూల మార్పులు తీసుకొచ్చామని చెప్పారు.

**ఏరైసు మిల్లులో అయినా అమ్ముకునే సౌలభ్యం :**

ధాన్యం అమ్మే రైతులు ఏ మిల్లుకు అయినా ధాన్యం పంపవచ్చు. గతంలో ప్రభుత్వం సూచించిన మిల్లులకు మాత్రమే రైతులు ధాన్యం పంపాల్సి ఉండేది. నాడు నెలల తరబడి ధాన్యం డబ్బులు రైతులకు జమ అయ్యేవి కావు. కానీ కూటమి ప్రభుత్వం 24 గంటల నుంచి 48 గంటల్లోపే ధాన్యం డబ్బు చెల్లిస్తోంది. రైతులు వాట్సాప్ ద్వారా తమ పంటను అమ్ముకునే సౌకర్యాన్ని కల్పించింది. సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు రైతులు, మిల్లర్లు, అధికారులతో ఉమ్మడిగా కమిటీలు ఏర్పాటు చేసింది.

**అధికారులు, ఉద్యోగులదే బాధ్యత :**

ధాన్యం సేకరణ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వ తీసుకొచ్చిన ఈ విధానాలను సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత కింద స్థాయి ఉద్యోగులు, ప్రభుత్వ సిబ్బందిపై ఉందని ముఖ్యమంత్రి అన్నారు. డ్రయర్ల (ధాన్యం ఆరబెట్టే యంత్రాలు) ఏర్పాటు ద్వారా తేమ విషయంలో తలెత్తుతున్న సమస్యలు ఎంతవరకు పరిష్కారం చూపవచ్చు అనేది కూడా చూడాలని సిఎం సూచించారు.

**37లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం :**

సమీక్షలో ధాన్యం సేకరణ వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

మిగతా 2లో

# ఆరునెలల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత



-రాష్ట్రంలో వ్యవస్థలన్నీ పూర్తిగా నీరుగారిపోతున్నాయి
-వైద్యరంగం పరిస్థితి దయనీయంగా ఉంది
-వ్యవసాయ రంగం కూడా కుదేలైంది
-విచ్చలవిడిగా అవినీతి పెరిగిపోయింది
-ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్బులు, లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా
-నియోజకవర్గాల్లో మైనింగ్ సహా ప్రతిదానికి ఎమ్మెల్యేలకు మామూళ్ళు ఇవ్వాలి
-రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది
-తొలిసారిగా మేనిఫెస్టోలో హామీలను మనం తూచ తప్పకుండా అమలు చేశాం
-బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే సంక్షేమ కేలండర్ ఇచ్చాం
-మనం కుటుంబం మొత్తానికి సహాయం చేశాం
-టీడీపీ ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరికీ సాయం చేస్తామని అబద్ధాలు చెప్పారు
-మనం ప్రజల తరపున నిలబడాల్సిన సమయం వచ్చింది
-సంక్రాంతి తర్వాత నేను పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పర్యటిస్తాను
-ప్రతి బుధవారం, గురువారం కార్యకర్తలతో మమేకం అవుతాను
-కార్యకర్తలతో జగనన్న, పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం పేరుతో కార్యక్రమం
-ఈ లోగా జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి పార్టీ కమిటీలు పూర్తి చేయాలి
-ప్రతి కార్యకర్తకు ట్విట్టర్, ఇన్ స్టా, ఫేస్ బుక్, వాట్సప్, యూట్యూబ్ అకౌంట్లు ఉండాలి
-గ్రామంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలి
పార్టీ నేతలకు వైయస్.జగన్ దిశా నిర్దేశం




# జగన్-సెకి డీల్ పై ఏసీబీకి షర్మిల ఫిర్యాదు

అదానీ - వైఎస్ జగన్ సోలార్ ఒప్పందాలపై వైఎస్ షర్మిల ఏసీబీకి ఫిర్యాదు చేశారు. అమెరికా దర్యాప్తు సంస్థలే జగన్ స్కామ్ గురించి బయటపెట్టాయని పునరుద్ఘాటించారు. చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ - జగన్ సోలార్ ఒప్పందంపై నిజాలు నిగ్గు తేల్చాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఏసీబీకి ఫిర్యాదు చేశారు. కూటమి ప్రభుత్వం ఏసీబీని పంజరంలో బంధించిందని విమర్శించారు. బోను నుంచి ఏసీబీని విడుదల చేసి స్వేచ్ఛగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

అదానీ - జగన్ సోలార్ ఒప్పందంపై నిజాలు నిగ్గు తేల్చాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఏసీబీకి ఫిర్యాదు చేశారు. కూటమి ప్రభుత్వం ఏసీబీని పంజరంలో బంధించిందని విమర్శించారు. బోను నుంచి ఏసీబీని విడుదల చేసి స్వేచ్ఛగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.అమెరికా దర్యాప్తు సంస్థలే జగన్ స్కామ్ గురించి బయటపెడితే.. చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అదానీపై అమెరికాలో దర్యాప్తు జరుగుతుందని చెప్పారు. సోలార్ పవర్ డీల్ లో జగన్ కి రూ.1750 కోట్లు ముడుపులు ఇచ్చారని వెల్లడైందని పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని అమెరికా FBI వెల్లడించిందని గుర్తు చేశారు. ఆధారాలు కూడా బయటపెట్టిందన్నారు.ఇంత జరుగుతుంటే మన దర్యాప్తు సంస్థలు నిద్ర పోతున్నాయా ? 2021లో ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ ఈ సోలార్ డీల్ పై హైకోర్టు లో పిటీషన్ కూడా వేసింది. ఇదొక కుంభకోణం అని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ఆ రోపణలు చేశారు. మరి ఇప్పుడు మీరే అధికారంలో ఉన్నారు.

మిగతా 2లో

## ప్రధాని మోదీ సమక్షంలో మహారాష్ట్ర సీఎంగా

# ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం



ముంబై:ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి.ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ నేత సుధీర్ ముంగంటి వార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది.




# యువతకు నైపుణ్య శిక్షణ

## - ప్రభుత్వం-గూగుల్ సంస్థ కీలక ఒప్పందం

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది.

ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఏపీ రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సచివాలయంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు.

# పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం సక్సెస్

## - నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్

ప్రజాభూమిప్రతినిధి,శ్రీహరికోట

శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి పీఎస్ఎల్వీ సీ59 వాహకనౌక విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. గురువారం సాయంత్రం 4:04 గంటలకు రాకెట్ నిప్పులు చిమ్ముతూ కక్ష్యలోకి ప్రవేశించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా -3తో పాటు మరికొన్ని చిన్న ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. 550 కిలోల బరువున్న ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ రాకెట్ కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది.

సూర్యుని బాహ్య వాతావరణమైన కరోనాపై పరిశోధన చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఈ తరహా ప్రయోగం చేపట్టడం ప్రపంచంలోనే ఇదే మొదటిసారని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తెలిపింది. కాగా, బుధవారం ఈ ప్రయోగం నిర్వహించాల్సి ఉండగా సాంకేతిక కారణాలతో గురువారానికి వాయిదా పడింది.పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమ్‌నాథ్ హర్షం వ్యక్తం చేస్తూ శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

మిగతా 2లో







ప్రజాభూమి

## ఇందిరమ్మ రాజ్యం కాదు.. ప్రజలు తిరగబడే రోజు వస్తుంది : ఎమ్మెల్సీ కవిత

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

ఇందిరమ్మ రాజ్యం ఎమర్జెన్సీ పాలనను తలపిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇవాళ బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుల నేపథ్యంలోనే గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కి ఎమ్మెల్సీ కవిత వెళ్లి హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలను పరామర్శించారు. అనంతరం ఆమె మీడియా తో మాట్లాడుతూ.. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదని, పోలీసు రాజ్యం నడుస్తోందన్నారు. బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమన్నారు.బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదును సీఐ రిజెక్ట్ చేశారని ఆరోపించారు. ఎందుకు కంప్లైంట్ తీసుకోవడం లేదని పాడి కౌశిక్ రెడ్డి సీఐని ప్రశ్నించడం జరిగిందన్నారు. దీంతో తిరిగి పోలీసులు కౌశిక్ రెడ్డిపై కేసు పెట్టడం దారుణమన్నారు.

మార్నింగ్ 10 గంటలకు అరెస్ట్ చేసిన కౌశిక్ రెడ్డిని వివిధ సెక్షన్లు పెడుతూ ఇప్పటి వరకు రిమాండ్ కి తరలించకుండా జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయనను డిటెన్షన్లో పెట్టాలనే ఉద్దేశంతో సాయంత్రం 5 గంటలకు కోర్టు మూసివేసే వరకు వెయిట్ చేశారని ఆరోపించారు.

## ధాన్యం కొనుగోలులో ఒక్క రైతూ ఇబ్బంది పడకూడదు

మొదటిపేజీ తరువాయి

ఈ ఖరీఫ్ సీజన్లో 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 1.51 లక్షల మంది రైతుల నుంచి 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. నేటికి రూ.2,331 కోట్లు రైతులకు చెల్లించారు. ఇందులో రూ. 2,202 కోట్లు 24 గంటల్లో చెల్లించగా, మిగిలిన రూ.128 కోట్లు 48 గంటల వ్యవధిలో చెల్లించారు. అత్యధికంగా తూర్పు గోదావరి జిల్లాలో కొనుగోలు :మొత్తం 14 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు చేస్తుండగా, అందులో తూర్పు గోదావరి జిల్లాలో 1.84 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమ గోదావరిలో 1.81 లక్షల మెట్రిక్ టన్నులు, ఏలూరు జిల్లాలో 1.69 లక్షల మెట్రిక్ టన్నులు. కోనసీమలో 1.44 లక్షల మెట్రిక్ టన్నులు, కృష్ణాలో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. వీటితో పాటు మరో 9 జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు జరుపుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ సమయానికి కేవలం 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చెయ్యగా, ఇదే సమయానికి ఈ ఏడాది నేటికి 10,59,457 మెట్రిక్ టన్నుల ధాన్యం కోనుగోలు చేశారు. అంటే గతేడాది కంటే రెంట్టింపు మొత్తంలో ఈ ఏడాది ధాన్యం కొనుగోలు జరపడంతో పాటు, 48 గంటల వ్యవధిలోనే మొత్తం 1.45 లక్షల మంది రైతులకు డబ్బులు చెల్లించడం జరిగిందని అధికారులు వివరించారు. తుఫాను ప్రభావం కారణంగా ఆందోళన చెందుతున్న రైతుల్ని అర్థం చేసుకుని, మరింత వేగంగా పెద్దఎత్తున ధాన్యం కోనుగోలు చేస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం ధాన్యం సేకరణలో గత 10 రోజుల్లోనే 60 శాతం జరిపినట్లు అధికారులు తెలిపారు. ధాన్యం సంచుల కొరత రానివ్వొద్దు :రైతులు ధాన్యం సంచుల కోసం ఇబ్బంది పడే పరిస్థితి రాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. వాట్సప్ ద్వారా కొనుగోళ్లు అని చెప్పాం.. దాని అమలు సక్రమంగా అవుతుందా లేదా.. ఫలితాలు ఎలా ఉన్నాయి అనేది కూడా సరిచూసుకోవాలని సూచించారు.

రైతులు తమ చుట్టూ తిరగాలనే సంస్కృతి కనిపించకూడదని అన్నారు. ఏ రైస్ మిల్లు వాళ్లు అయినా రైతులను ఇబ్బంది పెడతాం.. ప్రభుత్వానికి సహకరించం అంటే కుదరదని.. అలాంటి వారిపై చర్యలకు వెనుకాడొద్దని సిఎం కలెక్టర్లకు సూచించారు. మిల్లుల్లో లోడింగ్కు ఎక్కువ సమయం పట్టకుండా చూడాలని, వాహనాలకు జీపీఎస్ విధానం అమలు చేయాలని చెప్పారు. ప్రతి రోజూ మీడియాకు ధాన్యం కొనుగోలు సమాచారం :ఆయా జిల్లాల్లో ప్రతి రోజూ కొనుగోలు వివరాల మీడియా ద్వారా కలెక్టర్లు, అధికారులు ప్రజలకు వివరించాలని, తద్వారా ప్రజలకు సమాచారం అందుతుందని సీఎం అన్నారు. రైతుల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా సమాచారం తీసుకుంటున్నాం. వారి నుంచి సంతృప్తి వ్యక్తం కాకపోతే దానికి అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని సీఎం అన్నారు. ఎక్కడైనా సమస్య ఉందని తెలిస్తే ఈ సారి తానే స్వయంగా ఆ ప్రాంతానికి వెళతానని, అక్కడి నుంచే అధికారులను వివరణ కోరుతానని సీఎం అన్నారు. ప్రభుత్వం నిధులు అందుబాటులో ఉండి.. అన్ని విధాలుగా మద్దతుగా ఉండి కూడా అధికారులు, ఉద్యోగుల వైఫల్యం వల్ల చెడ్డపేరు వస్తే ఎందుకు సహించాలని సీఎం అన్నారు. తేమ సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వ పరంగా రైతుల కోసం ఏం చెయ్యవచ్చు అనేది చూడాలన్నారు.

బియ్యం స్మగ్లింగ్ చేస్తే ఉపేక్షించేది లేదు :రాష్ట్రంలో రేషన్ బియ్యం రీ సైక్లింగ్, స్మగ్లింగ్ అనేది పెద్ద మాఫియాగా మారిపోయిందని, ఈ సమస్య పరిష్కారం కోసం అధికార యంత్రాంగం ప్రత్యేకమైన ప్రణాళికతో పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. బియ్యం స్మగ్లింగ్పై విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు, ఇకపై ఎక్కడా స్మగ్లింగ్ జరగకుండా చూడాలని ఆదేశించారు. ఉండవల్లిలో తన నివాసం నుంచి ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.

## జగన్-సెకీ డీల్ పై ఏసీబీకి షర్మిల ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి

అధికారం చేతుల్లో పెట్టుకొని ఏం చేస్తున్నారు? జగన్ కి నష్టం లేదు..మీకు నష్టం లేదు. నష్టం జరిగేది రాష్ట్ర ప్రజలకు మాత్రమే. ఒకప్పుడు సోలార్ పవర్ యూనిట్ కి 10 రూపాయలు ఉండేది. ఇప్పుడు యూనిట్ ధర 1.99 పైసలకు తగ్గింది. రేపు 50 పైసలకే వచ్చినా తగ్గొచ్చు. సోలార్ పవర్ రేట్లు తగ్గుతుంటే... మీరు ఎలా 25 ఏళ్లకు అగ్రిమెంట్ చేశారు..? రూ.2.49 పైసలకు కొని రాష్ట్ర ప్రజలు నెత్తిన లక్ష కోట్ల భారం ఎందుకు భారం మోపారు" అని వైఎస్ షర్మిల నిలదీశారు.అదానీ మీద మీరు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని షర్మిల ప్రశ్నించారు."అదానీ బీజేపీ మనిషి.. మోడీ మనిషి. బీజేపీతో మీకు అలయెన్స్ ఉంది.

అందుకే మీరు అదానీకి, మోడీకి భయపడుతున్నారు. అదానీని కాపాడుతున్నారు.కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ సైతం పార్లమెంట్ లో పోరాటం చేస్తున్నారు. JPC వేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయినా మోదీ నోరు విప్పడం లేదు. మొత్తం దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారు. అమెరికా దర్యాప్తు సంస్థలు చెప్తే కానీ అవినీతి బయటకు రాలేదు. ఈ అవినీతి బయటపెట్టని CBI చేతకానిదా? మోడీ చేతకాని వారా..?" అంటూ షర్మిల కామెంట్స్ చేశారు."చంద్రబాబు గారు.. మీ రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టండి.

ప్రజల కోసం పని చేసే ఏసీబీని స్వేచ్ఛగా పనిచేసే ఆదేశాలు ఇవ్వండి. ప్రజలు మిమల్ని నమ్మి ఓట్లు వేసి గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోండి" అని షర్మిల హితవు పలికారు.

## యువతకు నైపుణ్య శిక్షణ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ సంస్థ కీలక ఒప్పందం చేసుకుంది. అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వనుంది. ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలకు గూగుల్ సహకరించనుంది. మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలు వివిధ రకాల సర్టిఫికెట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సెల్ ఫోన్ ద్వారా ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా తెలిపారు. యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10 వేల మందికి గూగుల్ ఎసెన్సిషియల్ పేరుతో నైపుణ్య శిక్షణ కోర్సు అందిస్తుందని తెలిపారు. రోజువారీ జీవితంలో ఏఐని ఎలా ఉపయోగించాలి, ఏఐ ద్వారా ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంచడం వంటివి ఈ కోర్సులో అంతర్భాగంగా ఉంటాయన్నారు. సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, జనరేటివ్ ఏఐ వంటి రంగాల్లో గూగుల్ క్లౌడ్ సర్టిఫికేషన్లు, స్కిల్ బ్యాడ్జ్లను గూగుల్ అందజేస్తుందన్నారు.ప్రభుత్వ ఏజెన్సీల కోసం స్కిల్లింగ్ ప్రోగ్రామ్లను అందించడానికి ప్రభుత్వంతో గూగుల్ క్లౌడ్ సహకరిస్తుందని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విద్యకు పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా అధ్యాపకులకు గూగుల్ సాంకేతిక మద్దతును అందిస్తుందన్నారు. వ్యవసాయం, ట్రాఫిక్ నిర్వహణ, వెబ్సైట్ ఆధునీకరణ, పౌరుల ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలలో క్లౌడ్ టెక్నాలజీ, AI ప్రయోజనాలపై కీలక రంగాలలో పైలట్ ప్రాజెక్టులకు గూగుల్ సహకరిస్తుందని వివరించారు.పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న చంద్రబాబు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ మ్యాప్స్ జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఏపీ ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఏఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు.ఏఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి గూగుల్ కట్టుబడి ఉందని తెలిపారు. విభిన్న కమ్యూనిటీల సహకారంతో వేగవంతమైన పురోగతి సాధించాలన్నది తమ లక్ష్యన్నారు. విభిన్న కమ్యూనిటీల సహకారంతో వేగవంతమైన పురోగతి సాధించాలన్నది తమ లక్ష్యమని లలిత రమణి చెప్పారు.

## ప్రధాని మోదీ సమక్షంలో మహారాష్ట్ర సీఎంగా

# ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి

ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది.మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువురు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.<

ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు.

## పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం సక్సెస్

మొదటిపేజీ తరువాయి

ప్రోబా - 3 ఉపగ్రహాలను విజయవంతంగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టగలిగామన్నారు. అలాగే, ప్రోబా తదుపరి చేపట్టబోయే ప్రయోగాలను ఆయన విషెష్ చెప్పారు. ఇస్రో వాణిజ్య విభాగం న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (NSIL) భాగస్వామ్యంతో ఈ ప్రయోగం చేపట్టామని.. పీఎస్ఎల్వీకి మరిన్ని అవకాశాలు కల్పించిన ఎన్ఎస్ఐఎల్కు ధన్యవాదాలు తెలిపారు. డిసెంబరులో స్పేటెక్స్ పేరుతో పీఎస్ఎల్వీ - సీ60 ప్రయోగం ఉంటుందని చెప్పారు. ఈ ఉపగ్రహంతోనే ఆదిత్య ఎల్ - 1 సోలార్ మిషన్ కొనసాగుతుందన్నారు.

## ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లింది ఆర్టీసీ అన్నలే : సీఎం రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా జరుపుతున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ చేసిన ఉద్యమం కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులు జంగ్ సైరన్ మోగించి, ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లారని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల హామీలను ప్రజల్లోకి బస్సుల ద్వారా తీసుకువెళ్లిన ఆర్టీసీ అన్నలకు కాంగ్రెస్ పార్టీ సదా రుణపడి ఉంటుందని అన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాట పట్టించామని పేర్కొన్నారు.

## ఆరునెలల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

ఈ ప్రభుత్వం వచ్చి దాదాపు ఆరునెలలు కావస్తోంది. ఆరునెలల కాలంలోనే ఇంత తీవ్రమైన వ్యతిరేకత వచ్చిన పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేదు. తొలిసారిగా చూస్తున్నాం. ఇలాంటి నేపథ్యంలో మనమంతా కలిసికట్టుగా ఏం చేయాలని ఆలోచన చేసి ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాం. మన ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య తేడా ప్రజలు గమనిస్తున్నారు. ఇవాల్టికి కూడా మన జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్లు ఏ గ్రామానికైనా, ఏ ఇంటికైనా ఈ మంచి చేశామని చెబుతూ గర్వంగా తలెత్తుకుని వెళ్లగలం. కేవలం వైయస్సార్సీపీ ప్రభుత్వం మాత్రమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసిందని మనం సగర్వంగా చెప్పగలం.మామూలుగా రాజకీయపార్టీలు ఎన్నికల్లో మేనిఫెస్టో అని రంగు, రంగులు కాగితాలు ఇచ్చి దాన్ని ఎన్నికలు అయిపోగానే చెత్తబుట్టలో పడేసే పరిస్థితుల నుంచి...తొలిసారిగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను మనం తూచ తప్పకుండా అమలు చేశాం. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావిస్తూ... అందులో 99శాతం వాగ్దానాలు అమలు చేశాం. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే ఏ పథకం ఏ నెలలో ఇస్తామో ముందుగానే బడ్జెట్ తో పాటు సంక్షేమ కేలండర్ ను విడుదల చేసి క్రమం తప్పకుండా ఆ నెలలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశాం.చరిత్రలో వైయస్సార్సీపీ ప్రభుత్వంలో మాత్రమే ఇలా జరిగింది.ఆ రకమైన మంచి మనం చేశాం. ఆ రకమైన మంచి చేసినా కూడా ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. అందుకు కారణాలు ఏమైనా వాటిని పక్కనపెడితే... మనకు గత ఎన్నికల్లో 50 శాతం ఓట్ షేర్ వస్తే ఈ సారి 40 శాతం వచ్చింది.జగన్ ప్రతి ఇంటికి పలావు పెట్టాడు. కానీ చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు కాబట్టి పొరపాటున చేయి అటువైపు పోయింది. తీరా ఇవాల చూస్తే పలావు పోయింది, బిర్యానీ కూడా లేదు అన్న మాట ప్రతి ఇంటిలోనూ వినిపిస్తుంది.ఆ రోజుల్లో మనం ఏ ఇంటికి పోయినా చిక్కటి చిరునవ్వుతో ఆహ్వానించారు.ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి తీవ్రమైన ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఎవరు కనిపించినా...చిన్న పిల్లలు కనిపిస్తే నీకు రూ.15వేలు అని వాళ్ల తల్లులు కనిపిస్తే నీకు రూ.18 వేలు అని, అంతకన్నా పెద్దవాళ్లు వాళ్ల అత్తగారు కనిపిస్తే నీకు రూ.48వేలు అని, ఆ ఇంట్లోంచి ఉద్యోగం చేసే వయస్సున్న పిల్లాడు వస్తే నీకు రూ.36 వేలు అని ఆ ఇంట్లో రైతు కండువా వేసుకుని బయటకు వస్తే నీకు రూ.20వేలు అని చెప్పారు.మనం కుటుంబం మొత్తానికి సహాయం చేస్తుంటే.. టీడీపీ వాళ్లు ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరికీ సాయం చేస్తామని అబద్ధాలు చెబుతున్నారని చాలా మంది నాతో కూడా చెప్పారు. కానీ మనం అలా చేయలేదు.ఇవాల్టికి నా దగ్గరకు వచ్చిన మన ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జీలు.. మీ దగ్గర అతి మంచితనం, అతి నిజాయితీ ఈ రెండూ మనకు సమస్యలు అంటున్నారు. కానీ రేపు మరలా మనం ఈ గుణాలతోనే అధికారంలోకి వస్తాం.ఆరునెలల కూటమి పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఏ ఇంటికి గర్వంగా వెళ్లలేని పరిస్థితి. ఏ ఇంటికి వెళ్లినా చిన్నపిల్లలు నా రూ.15వేలు ఏమైందని.. రైతులు నా రూ.20వేలు ఏమైందని.. ఉద్యోగం కోసం వెతికే పిల్లలు నా రూ.36వేలు ఏమయ్యాయని అడిగే పరిస్థితి ఉంది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మోసాలుగా తేటతెల్లం అవుతున్నాయి.మరోవైపు వ్యవస్థలన్నీ పూర్తిగా నీరుగారిపోతున్న పరిస్థితులు. స్కూళ్లలో నాడు నేడు లేదు. ఇంగ్లిషు మీడియం లేదు. మన హయాంలో రోజుకొక మెనూతో భోజనం పెట్టే గోరుముద్ద ఉండేది. ఇవాళ అధ్వాన్న పరిస్థితుల్లో మధ్యాహ్న భోజనం ఉంది. మూడో తరగతి నుంచి సబ్జెక్టు టీచర్లు, టోఫెల్ ఎత్తివేశారు. 8వతరగతి పిల్లల చేతుల్లో ట్యాబులు కూడా గాలికి ఎగిరిపోయిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. మన హయాంలో ఆరోతరగతి నుంచి డిజిటిల్ క్లాస్ రూములు తయారు చేశాం. మన హయాంలో ప్రైవేటు స్కూళ్లు ప్రభుత్వ స్కూళ్లతో పోటీపడతాయా అన్న పరిస్థితి నుంచి... ఇవాళ పూర్తిగా తిరోగమనంలోకి స్కూళ్లు వెళ్లిపోయాయి. ఇవాళ గవర్నమెంటు బడులు మాకు వద్దు అని పేదవాడు అనుకునే పరిస్థితుల్లోకి నెట్టేశారు. అమ్మఒడి గాలికి ఎగిరిపోయింది. విద్యాదీవెన, వసతి దీవెన కూడా ఇవ్వడం లేదు. ఇంజనీరింగ్, డిగ్రీ చదువుతున్న పిల్లలకు ప్రతి క్వార్టర్ ముగిసిన వెంటనే నాలుగో నెల వెరిఫై చేసి ఐదో నెల ఇచ్చేవాళ్లం. ఈ రోజు ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించి నాలుగు త్రైమాసికాలకు సంబంధించిన ఫీజులు బకాయిలు పెట్టారు. వసతి దీవెన గాలికెగిరిపోయింది. పిల్లలు చదువుకునే కాలేజీలు యాజమాన్యాలు మీరు ఫీజు కట్టకపోతే ఒప్పుకోమని వారిని ఇంటికి పంపిస్తున్నారు.వైద్యరంగం పరిస్థితి కూడా అంతే దయనీయంగా ఉంది. ఆరోగ్యశ్రీ సేవలు అందించే నెట్ వర్క్ ఆసుపత్రులకు మార్చి నుంచి ఇంతవరకు బిల్లులు చెల్లింపులేదు. మార్చి నుంచి నవంబరు వరకు లెక్కిస్తే.. ఇప్పటికీ ఇంకా రూ.2400 బకాయిలు ఉన్నాయి. నెట్ వర్క్ ఆసుపత్రులకు పేదలు వెళితే వైద్యులు మేం వైద్యం చేయలేమనే పరిస్థితి. 104,108 ఆగష్టు నుంచి బకాయిలు ఇవ్వడం లేదు. నడపలేని పరిస్థితి. కుయ్ కుయ్ మంటూ రావాల్సిన అంబులెన్స్ లు చతికిలపడుతున్నాయి. మన ప్రభుత్వ హయాంలోఆరోగ్యశ్రీ పరిధిని 3350 రోగాలకు పెంచి రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించాం. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల



కొరత ఉండకూడదని జీరో వేకెన్సీ పాలసీ తీసుకొచ్చాం. ప్రభుత్వ ఆసుపత్రిలో డబ్ల్యూహెచ్ ఓ, జీఎంపీ ప్రమాణాలతో మందులు ఇచ్చేలా మార్పులు తెచ్చాం. ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్ తీసుకొచ్చి, ప్రతి పదిహేను రోజులకొకమారు ఊరికే వచ్చి వైద్యం అందించే పరిస్థితి తీసుకొచ్చాం.

ఇవాళ అంతా తిరోగమనం.వ్యవసాయ రంగం కూడా కుదేలైంది.ఆర్బీకేలు స్థాపించి, ఇ-క్రాప్ పెట్టి పారదర్శకంగా ప్రతి రైతుకు ఆర్బీకే ద్వారా ఉచిత పంటల బీమా పెట్టాం. దళారీ వ్యవస్థ లేకండా ధాన్యం నేరుగా రైతు వద్దకే వచ్చి కొనుగోలు చేసే కార్యక్రమం మనం చేస్తే... ఈరోజు ఏ రైతుకూ ధాన్యానికి కనీస మద్ధతు ధర రావడం లేదు. రూ.200 నుంచి రూ.300 తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఆర్బీకేలు నిర్వీర్యం అయిపోయాయి. ఇ-క్రాప్ గాలికెగిరిపోయింది. పారదర్శకత పక్కకుపోయింది. తిరోగమనంలో వ్యవసాయం ఉంది.డోర్ డెలివరితో ప్రతి పథకం ఇంటికి అందించే పాలన మనదైతే..ఈ రోజు డోర్ డెలివరీ మాట, మంచి పాలన దేవుడెరుగు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల చుట్టూ తిరిగితే తప్ప వచ్చే పరిస్థితి కూడా లేదు. ఇంత దారుణమైన పరిస్థితులు. మళ్లీ పథకాలు ఎలా ఉన్నాయని హాలో అని ఫోన్ చేసి అడుగుతామంటున్నారు... అసలు పథకాలుంటే కదా.విచ్చలవిడిగా అవినీతి పెరిగిపోయింది. ఇసుక రేట్లు చూస్తే..మన కన్నా తక్కు రేట్లకు ఇస్తామన్నారు. మన హయాం కంటే రెట్టింపు ఉన్నాయి. ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదు. మద్యం షాపులు ప్రభుత్వంలో ఉన్నవి తీసేశారు. ప్రతి గ్రామంలో వేలం వేసి రూ.2-3 లక్షలకు బెల్టుషాపులు నడుపుతున్నారు. లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా... ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్బులు. ఏ నియోజకవర్గంలో మైనింగ్ జరగాలన్నా, పరిశ్రమ నడవాలన్నా ఏం జరగాలన్నా ఎమ్మెల్యేకు ఇంత, ముఖ్యమంత్రికి,ఆయన కొడుకుకి ఇంత అని దోచుకోవడం, పంచుకోవడం జరుగుతుంది. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది.

ఇలాంటి దుర్మార్గమైన పాలన వల్ల ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా పెరిగింది. ఆరు నెలలు అయింది. మనం ప్రజల తరపున నిలబడాల్సిన సమయం వచ్చింది. ఆరు నెలల ప్రభుత్వ పాలన వేగంగా నడిచిపోయింది. జమిలి అంటున్నారు. అందరం చురుగ్గా ప్రజల తరపున పనిచేయాలి. ప్రజల తరపున గళం వినిపించాలి. మీ అందరినీ నేను ఒక్కటే కోరుతున్నాను. ప్రతిఒక్కరూ ప్రజలకేం కావాలి, వారికి తోడుగా అండగా ఉండాలి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇలాంటి సమయంలోనే మనం ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తుపెట్టుకోవాలి. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలి. నా జిల్లాల పర్యటన కార్యక్రమం సంక్రాంతి తర్వాత జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుంది.అక్కడే నిద్ర చేస్తాను. ప్రతి బుధవారం, గురువారం ఒక్కో పార్లమెంటు నియోజకవర్గంలో రెండు రోజులు అక్కడే ఉంటాను. కార్యకర్తలతో మమేకం అవుతాను. కార్యకర్తలతో జగనన్న, పార్టీ బలోపేతానికి దిశ నిర్దేశం అన్న పేరుతో ఈ కార్యక్రమం చేస్తాను.పార్టీ గట్టిగా నిలబడాలంటే ఆర్గనైజేషన్ బలంగా ఉండాలి. ప్రతి గ్రామంలోనూ, మండలంలోనూ, నియోజకవర్గంలో వైయస్సార్సీపీ బలంగా ఉంది. దీన్ని మరింత బలోపేతం చేయాలి. నా పర్యటనలోగా జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి పార్టీ కమిటీలు పూర్తి చేయాలి. నా కార్యక్రమం మొదలైనప్పుడు గ్రామ స్థాయి, బూత్ కమిటీల వరకు నియామకాలు పూర్తి చేద్దాం. ఈ కమిటీల పూర్తైన తర్వాత ప్రతి సభ్యుడికీ సోషల్ మీడియా మాధ్యమంలో ఉండే ట్విట్టర్, ఇన్ స్టా, ఫేస్ బుక్, వాట్సప్, యూట్యూబ్ అన్ని అకౌంట్లు ఉండాలి. మన గ్రామంలో ఏం జరుగుతున్నా అన్యాయాన్ని ప్రశ్నించాలి. ఆసుపత్రిలో డాక్టర్ ఎందుకు లేదు? పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదు? అమ్మఒడి ఏమైంది? ఇలా ప్రతిదీ ఫోటో తీసి అప్ లోడ్ చేయాలి.మనం కేవలం చంద్రబాబుతో యుద్ధం చేయడం లేదు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 లాంటి చెడిపోయిన నెగిటివ్ మీడియాతో యుద్ధం చేస్తున్నాం.వీళ్లు ఆకాశం నుంచి ఒక అబద్దాన్ని సృష్టిస్తారు.దానికి రెక్కలు కట్టి ఇంత మందితో ప్రచారం చేస్తారు. ఇవన్నీ తిప్పికొట్టాలంటే వాళ్ల కంటే మనం బలంగా తయారు కావాలి.అలా జరగాలంటే ప్రతి కార్యకర్త విప్లవంలా పనిచేయాలి.మోసంతో అధికారంలో వచ్చిన వీళ్లు ప్రజల కోపానికి గురికాకతప్పదు. అప్పుడు వీళ్లు ఎంత దూరంలో పడతారంటే... తెలుగుదేశం పార్టీకి సింగిల్ డిజిట్ కూడా రాని రోజులు మనం చూస్తాం. మనం అందరం కలిసికట్టుగా నిలబడాల్సిన సమయం ఇద"ని వైఎస్ జగన్ అన్నారు.

అక్టోబర్,



## గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి రెవెన్యూ గ్రామ సభలు.. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

ప్రజాభూమి నర్సీపట్నం



రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభల ఏర్పాట్లు: డిసెంబర్ 6, 2024 – జనవరి 8, 2025

రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, డిసెంబర్ 6, 2024 నుండి జనవరి 8, 2025 వరకు సమావేశాలు నిర్వహించనున్నట్లు గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. గ్రామస్థాయిలో భూమి తగాదాలు, రీ సర్వే అవకతవకలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.ప్రతి మండలంలో ఒక గ్రామంలో రోజుకు ఒకసారి సమావేశాలు జరుగుతాయి. చిన్న గ్రామాల్లో ఒక పూట, పెద్ద గ్రామాల్లో రోజంతా ఈ సభలు నిర్వహించబడతాయి. తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ %ఎ=ూ%, మండల సర్వేయర్ వంటి అధికారులు సమావేశాల్లో పాల్గొంటారు. అవసరమైతే ఇతర శాఖల అధికారులను కూడా పిలుస్తారు. ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తారు.గత ప్రభుత్వంలో భూముల అక్రమాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సభల ద్వారా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల డాక్యుమెంట్లు, ధరకాస్తులు తీసుకురావాలని, రశీదు ఇవ్వబడుతుందని చెప్పారు. 45 రోజుల్లో సమస్యల పరిష్కారం ఉంటుందని స్పష్టం చేశారు.సభల అనంతరం రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ టీం ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారం పరిశీలించి నివేదిక అందజేస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రహదారుల అభివృద్ధి

**హెూం మంత్రి అనిత కృషితోనే రహదారుల అభివృద్ధి**

**విజయవాడలో రోడ్లు భవనాల శాఖ మంత్రికికృతజ్ఞతలు తెలిపిన కొప్పిశెట్టి వెంకటేష్**

ప్రజా భూమి నక్కపల్లి



కూటమి ప్రభుత్వంతోనే రహదారుల అభివృద్ధి సాధ్యమని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.ఈ మేరకు ఆయన విజయవాడలో హెూం మంత్రి వంగలపూడి అనితతో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా పాయకరావుపేట నియోజకవర్గంలో ఇంకా అధ్వానంగా ఉన్న రహదారులకి నిధులు మంజూరు చేసి సాయపడాలన్నారు.ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ హెూంమంత్రి వంగలపూడి అనిత కృషితో నక్కపల్లి మండలంలో 5 కోట్ల నిధులతో ఉద్దండపురం నుండి రేబాక రోడ్డు,గునుపూడి నుండి గోపాలపట్నం రోడ్డు,గొడిచర్ల నుండి దోసలపాడు రోడ్ల అభివృద్ధితో పాటు అలాగే అడ్డరోడ్డు నుండి కోటఊరట్ల వెళ్లే రోడ్డు 25 కోట్ల నిధులతో అభివృద్ధికి పురుడు పోసుకున్నాయన్నారు.నియోజకవర్గంలో రోడ్లన్నీ అభివృద్ధి పరిచి పాయకరావుపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలో రోల్ మోడల్ గా తయారు చేయడమే హెూంమంత్రి అనిత లక్ష్యమని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అద్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిని హెూంమంత్రి అనితతో మంత్రి బీసీ జనార్దన్ కి వినతి పత్రం అందచేసి త్వరలో నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

## నిడదవోలు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం. ముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర్ రెడ్డి

ప్రజా భూమి నిడదవోలు



నిడదవోలు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి కే విశ్వేశ్వర్ రెడ్డి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా మేడవరపు భద్రందోర ని నియమించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కోఆర్డినేటర్ కారింకి వెంకటేశ్వరరావు జిల్లా మహిళా అధ్యక్షురాలు మోతా శారద జిల్లా ఎస్సి విభాగం అధ్యక్షులు శాఖ పుల్లారావు జిల్లా యువజన కాంగ్రెస్ విభాగం బిల్డర్ బాబి జెటి రామారావు కాకర్ల శ్రీ హరిబాబు డాక్టర్ వడయార్ కాకర్ల శ్రీ హరి బాబు వెలగన రామకృష్ణ బుద్ధన లక్ష్మణరావు పాల్గొన్నారు.

## సొసైటీ సీఈవో ఆత్మహత్యాయత్నం
### మూడునెలలుగా జీతాలు లేవని సూసైడ్ నోట్

ప్రజా భూమి మలికిపురం



మలికిపురం మండలం గూడపల్లి సొసైటీ సీఈవో నూకల వీర వెంకట సత్యనారాయణ బుధవారం ఉదయం తన ఇంట్లో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రాజోలు డీసీసీబీ పరిధిలోకి వచ్చే గూడపల్లి పి.ఏ.సి.ఎస్ కు మూడునెలలు గా జీతాలు లేవని,దీనికి తోడు బ్యాంక్ మేనేజర్ మల్లాడి వీర వెంకట సత్యనారాయణ అలియాస్ స్టీవెన్ పాల్ వేధింపులకు చేస్తున్నాడని,కంప్యూటరైజేన్ పేరుతో పని ఒత్తిడి పెంచి మానసికంగా వేధిస్తున్నారని, బాధితుడు సత్యనారాయణ ఆవేదన వ్యక్తంచేసారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యనారాయణ ను పలు సొసైటీల సీఈవో లు,సిబ్బంది పరామర్శించారు. దీనిపై బ్యాంక్ మేనేజర్ స్టీవెన్ పాల్ ను వివరణ కోరగా గూడపల్లి సొసైటీ కంప్యూటరైజేషన్ లో వెనుకబడి ఉందని,రికార్డులు సక్రమంగా లేవని అన్నారు. సెప్టెంబర్ నెలవరకూ జీతాలు తీసుకున్నారని,అక్టోబర్ నెల జీతం మాత్రమే పెండింగ్ ఉందని అన్నారు.

సొసైటీల పై బ్యాంకు మేనేజర్ల అజమాయిషీ సొసైటీ ఉద్యోగులపై బ్యాంకు మేనేజర్ల అజమాయిషీ చెలాయిస్తూ ఇబ్బందులకు గురి చేసున్నారని పలువురు సొసైటీ ఉద్యోగులు ఆరోపించారు. రైతులకు ఇచ్చే రుణాలపై వచ్చే వడ్డీ డబ్బులు మాత్రమే జీతాలు రూపంలో తీసుకోవాలని బ్యాంక్ మేనేజర్లు నిబంధనలు పెట్టడంతో చాలా సొసైటీలో సీఈఓ లతో పాటు సిబ్బంది జీతాలు నెలలు తరబడి జీతాలు రాక కుటుంబ పోషణ భారంగా మారిందని సొసైటీ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భూ వివాద రహిత గ్రామాలు లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

**- ఈ నెల 6 నుంచి జనవరి 8 వరకు అత్యంత పకడ్బందీగా గ్రామాల్లో నిర్వహణ**

**- దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలనూ పరిష్కరిస్తాం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రభుత్వం, ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా విస్తృత ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయ, సన్నద్ధత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ సెంట్రల్, తిరువూరు శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా రెవెన్యూ సదస్సులను విజయవంతం చేసేందుకు సిద్ధమైన కార్యాచరణ ప్రణాళిక, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, వివిధ శాఖల అధికారుల ప్రత్యేక బృందాలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశా మీడియాతో మాట్లాడుతూ అధికారుల బృందాలే గ్రామాలను సందర్శించి ప్రజల వద్దకు వెళ్లి రెవెన్యూ, భూ సమస్యలను తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించే లక్ష్యంతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకూ, కోర్టుకేసులకు పరిష్కారం చూపేలా సదస్సులను నిర్వహించనున్నట్లు వివరించారు. ఇప్పటికే పరిష్కరించిన సమస్యలను కూడా ప్రజలకు




వివరించి, ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే పునఃపరిశీలన చేయడం జరుగుతుందన్నారు. నిర్దేశ షెడ్యూల్ ప్రకారం తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్వో, మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధితో పాటు అవసరం మేరకు అటవీ, దేవాదాయ శాఖల అధికారులు కూడా గ్రామానికి వెళతారన్నారు. ఏ రోజు ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనే విషయాన్ని గ్రామపంచాయతీ, టాం టాం, కరపత్రాలు తదితరాల ద్వారా ముందే తెలియజేయడం జరుగుతుందన్నారు. అన్ని పిటిషన్లను ఆన్‌లైన్లో రిజిస్టర్ చేసి, నిర్దేశ సమయంలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. సదస్సులను అత్యంత పకడ్బందీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తెచ్చేందుకు ప్రజాప్రతినిధుల సహకారంతో అధికార యంత్రాంగం కృషిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

### ఇదో గొప్ప కార్యక్రమం: ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ఇదో గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ సదస్సుల నిర్వహణకు ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను ఖరారుచేసిందని, సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో రీ సర్వే పేరిట జరిగిన కార్యక్రమంలో కొన్ని కొత్త సమస్యలు ఎదురై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. వాటికి కూడా ఈ సదస్సుల్లో పరిష్కారం లభిస్తుందన్నారు.

### అత్యంత పారదర్శకంగా సదస్సుల నిర్వహణ: ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని.. రైత్వారీ పట్టాభూమి అయినా సెక్షన్ 22 (ఏ)లో ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని.. ఇలాంటి వాటికి సదస్సుల్లో సంతృప్తికర పరిష్కారం లభించనుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓ గొప్ప ఉద్దేశంతో నిర్వహిస్తున్న సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ, తిరువూరు, నందిగామ ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.మాధురి, కె.బాలకృష్ణ, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారులు తదితరులు హాజరయ్యారు.

### ప్రజల సమస్యలకు సంతృప్తికర పరిష్కారం: ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్

రెవెన్యూ సదస్సులపై జరిగిన సమన్వయ సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా హాజరై మాట్లాడారు. ప్రజల భూ సమస్యలకు సంతృప్తికర పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు రూపకల్పన చేసిందని తెలిపారు. ప్రజలు ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా అధికారులే ప్రజల వద్దకు వెళ్లి వారి రెవెన్యూ, భూ సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషిచేయాలన్నారు. ఇంతమంచి కార్యక్రమాన్ని రూపొందించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## దాడులు, భూ తగాదాలపై వెల్లువెత్తిన అర్జీలు: వినతులు స్వీకరించిన హెూంమంత్రి అనిత

ప్రజాభూమి, మంగళగిరి:

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ మూకలు చేసిన అరాచాకాలు, అక్రమాలు, భూకబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో హెూంమంత్రి అనిత, ఎమ్మెల్సీ దువ్వాడపు రామారావు, డూండీ రాకేష్ లు వినతులను స్వీకరించారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఫోన్లలో అధికారులతో మాట్లాడి వెంటనే అర్జీలను పరిష్కరించేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.

గుంటూరు, కొత్తపేట, ప్రకాశ్ నగర్ ప్రాంతానికి చెందిన గుంజి అంకబాబు అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ..మా ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాల నుండి వృభిచారవృత్తి, గంజాయి మొదలగు చట్టవ్యతిరేకమైన అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. దాని ఫలితంగా ముక్కుపచ్చలారని పిల్లలు,యువకులు గంజాయికి, వ్యభిచారవృత్తికి అలవాటుపడుతున్నారు. వీటిపై చర్యలు తీసుకొని మా ప్రాంతాన్ని ఆ సాంఘిక కార్యక్రమాలను నుంచి విముక్తి కలిగించమని విజ్ఞప్తి చేశాడు.

తిరుపతి జిల్లా, తుమ్మలగుంట గ్రామానికి చెందిన ఎస్. సరస్వతి అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ..మా పూర్వీకులు ఇచ్చిన స్థలంను కొంత మంది కబ్జాదారులు కబ్జా చేశారు..వారిని నుంచి మా స్థలం విడిపించాల్సిందిగా కొరారు.

అనంతపురం, గుంతకల్ మండలం, తిమ్మాపుం గ్రామానికి చెందిన డాక్టర్ ఎస్. మాధవరావు అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. మాకు వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా చేసి డాక్టర్. గోపాల్, వెంకటేశ్వర్లు పేర్లపై రిజిష్టర్ చేసుకొని తిరిగి పైనే బైండోవర్ కేసులు పెట్టి వేధిస్తున్నారని గ్రీవెన్స్ లో వాపోయాడు.చిత్తూరు, దామరపాకానికి చెందిన ఎన్. చిరంజీవి అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ..నేను దివ్యాంగుడిని ప్రస్తుతం నాకు రూ.3వేల పింఛన్ వస్తుంది. కానీ వాస్తవం నేను 90శాతం అంగవైక్యలం కలిగి ఉన్నాను.. నిమెన్స్ హాస్పటల్ సదరం సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. కావునా నా యందు దయవుంచి కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న రూ.6వేల పింఛన్ ఇప్పించవల్సిందిగా విన్నవించుకున్నారు.

చిత్తూరు, నగరి మండలం, దామరపానికి చెందిన నారాయణశెట్టి విజ్ఞప్తి చేస్తూ..మా తండ్రి పేరిట ఉన్న 1.56



సెంట్ల భూమిని అదే గ్రామానికి చెందిన జి.లీలారామ్ అనే వ్యక్తి మా భూమిని అక్రమించాడు. మా తండ్రి గారి ఆస్తి మాకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రకాశం జిల్లా, వెలిగండ్ల మండలం, కోటాలపల్లి గ్రామానికి చెందిన యం. హరిబాబు అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. మా గ్రామానికి చెందిన యం.పి.పి స్కూల్ యొక్క ఆట స్థలమును వైసీపీ పార్టీ నాయకులైన పొట్లూరి పోలయ్య, మరియు మాదిరెడ్డి మాలకొండయ్య అక్రమించి విద్యార్థులు ఆట స్థలం లేకుండా చేశారు..వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ స్థలంను తిరిగి స్కూల్ కి కేటాయించాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశాడు.

పల్నాడు జిల్లా, నరసరావుపేట, పమిడిమర్రు గ్రామానికి చెందిన గుర్రపుశాల రామకృష్ణ (టీ.డీ.పీ రజక సాధికార రాష్ట్ర కన్వీనర్) అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. నేను కేవలం తెలుగుదేశంపార్టీ నాయకుడిని అని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కక్షపూరితంగా మా కుటుంబ భూములను గ్రామంలోని కొంత మంది పేరుపై నమోదు చేయించి మా కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెట్టి వేధించారు. మా కుటుంబ భూములు తిరిగి మాకు ఇప్పించాలని విన్నవించుకున్నారు.

కడప జిల్లాకు చెందిన పి. రమాదేవి విజ్ఞప్తి చేస్తూ.. అపార్ట్మెంట్ లో మూడోవ ఫ్లోర్ లో నివాసం ఉంటాం..రెండోవ ఫ్లోర్ లో ఉంటున్న వలిఖన్, ఫిరోజ్ ఖాన్ మెట్ల దగ్గర అడ్డుగా కూర్చొని ప్రతిరోజులు వేధిస్తున్నారు. నన్ను నా కుమారుడిని కొట్టి సెల్ ఫోన్ కూడా పగలగొట్టి కులం పేరుతో దుషించారు..వారిపై ఎస్సీఅట్రాసిటీ కేసు నమోదు చేయాలని వేడుకున్నారు.

తిరుపతి, జీపాలం పంచాయితీ, కురకాల్వ గ్రామానికి పి. లక్ష్మీ విజ్ఞప్తి చేస్తూ.. 2012లో ప్రభుత్వం వారు ఇచ్చిన భూమిని చంద్రయ్య, సురేష్, నల్లపాళం శీనయ్య అనే వ్యక్తులు కబ్జా చేయాలని మా ఇంటిని కూల్చివేశారు. అధికారులు పిర్యాదు చేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారు. దయచేసి వారి చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు ఇంటిని ఇప్పించవల్సిందిగా ప్రాధేయపడుతున్నాను.

చిత్తూరు జిల్లా, కార్వేటి నగరం మండలం, కొల్లాగుంట గ్రామం రజిక కుటుంబానికి చెందిన సి.మెహనవల్లి విజ్ఞప్తి చేస్తూ..మేము టీడీపీ కార్యకర్తలమని మాజీ డిప్యూటీ సీఎం నారాయణ మరియు వైసీపీ సర్పంచ్ గాంధీ, నాయకులు కలిసి మా ఇంటికి దారి లేకుండా అడ్డుగా గోడ కట్టారు..ప్రశ్నించినందుకు 35 మంది వైసీపీ సైకో బ్యాచ్ మా ఇంటిపై దాడి చేసి ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేసి మా కుటుంబ పరువుతీశారు...దీని కారణం మా చెల్లి ఆత్మహత్య చేసుకుంది. దీనికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కర్నూలు జిల్లా, ఆత్మకూరు గ్రామం దళితవాడకు చెందిన ఎస్.ఎస్.ఎస్ రత్నం అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ..తన కూతురుకి కట్నం కింద ఇచ్చిన 7 సెంట్ల భూమిని ఎన్. మధుసూదన్ అనే వ్యక్తి కబ్జా చేసి సి.ఐ శ్రీరామ్ ప్రధాన అనుచరుడు బినామి అయిన మేరవ నారయణ అనే వ్యక్తిపై రిజిష్టరు చేసుకున్నారు. స్థలం మాది అని అడిగినందుకు సి.ఐ శ్రీరామ్ నేను పయ్యావుల కేశవ్ నే ఎదురించినవాడిని మర్యాదగా స్థలం వదులుకొండి అని బెదిరిస్తున్నాడు. కావున దయవుంచి వారి దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసి మాకు న్యాయం చేయవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ సెక్యూరిటీ పోలీస్ టెక్నికల్ బోటు సిబ్బంది విజ్ఞప్తి చేస్తూ.. 2017లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 72మందిని టెక్నికల్ బోటు సిబ్బందిని నియమించడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం 2022 ఆగస్టులో మమ్మలి విధుల నుంచి తొలగించారు. తిరిగి మమ్మలి విధులల్లోకి తీసుకోవాలని కోరారు.

## రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పథకం పై జరుగుతున్న ప్రచారం నమ్మొద్దు

### రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ పథకం గురించి జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మ వద్దని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ పథకాన్ని నిలిపివేశారనే వార్తలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం పై కొందరు కావాలనే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ పథకం కొనసాగుతోందని, మంత్రిత్వ శాఖ ప్రకారం, రాష్ట్ర వ్యాప్తంగా 15,17,298 ఎస్సీ కుటుంబాలు, 4,75,557 ఎస్టీ కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ను కూటమి ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. వైసీపీ నేతలు ఈ పథకాన్ని టీడీపీ ప్రభుత్వం నిలిపివేసిందని తప్పుడు



ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పథకం కొనసాగుతోందని స్పష్టం చేశారు. "ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ప్రభుత్వ లక్ష్యం ఎప్పుడూ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కేనని స్పష్టం చేశారు.

### పథకానికి అర్హతలు ఎలా

విద్యుత్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఎవరైనా అర్హులు ఉండి ఈ పథకాన్ని పొందకపోతే, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి అవసరమైన పత్రాలతో దగ్గర్లోని మీసేవ కేంద్రం లేదా విద్యుత్ కార్యాలయాలను సంప్రదించవచ్చు. కుల ధృవీకరణ పత్రం (క్యాస్ట్ సర్టిఫికేట్) సహా అవసరమైన పత్రాలు సమర్పించిన తరువాత, అర్హతలు ఉంటే ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.



## పెళ్లిళ్లు సీజన్ ప్రారంభమైన అన్నవరం పుణ్యక్షేత్రం

ప్రజా భూమి అన్నవరం

అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం సత్యాగిరి కొండపై ఉన్న రెండు ఉచితకళ్యాణమండపాల్లో పెళ్లిళ్ల కోసం ముందస్తు తంతు..కాలగోళ్ళు హరిహారసాధన్ ప్రదానద్వారం వద్ద ఉచితకళ్యాణమండపాల పేరిట పలువురు దేవస్థానం నాయి బ్రాహ్మణులు, సన్నాయి మేళం బ్రోకర్లచే ఇష్టారాజ్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. హరిహరసదన్ లో రూములు తీసుకుని లగేజీలతో రాకపోకలు సాగించడానికి తీవ్ర ఆటంకం.. ఈ ప్రధాన ద్వారం వద్ద భోజనాలు పెట్టడానికి పై కార్యక్రమాలకు ఎవరిచ్చారు పర్మిషన్ అంటూ వసతికై వచ్చిన భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యవేక్షణ చేయవలసిన డి.సి, ఎ సి, ఏ ఈ ఓ, సూపరిండెంట్లు పత్తా లేకపోవడం విశేషం.

## బర్రింకలపాడు గ్రామంలో సీసీ రోడ్లుకు శంకుస్థాపన

ప్రజా భూమి, జీలుగుమిల్లి



నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటు చేస్తున్నట్లు పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కడ మట్టి వేసిన దాఖలాలు లేవు అని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ తీసుకోవడంతో రాష్ట్రంలో సిమెంట్ రోడ్లు పోయగలుగుతున్నామన్నారు. నిర్వీర్యమైన పంచాయతీ వ్యవస్థను గాడిని పెట్టేందుకు కంకణం కట్టుకున్నారని ఆయన అన్నారు. ఏ గ్రామంలో చూసిన సిసి రోడ్లతో దర్శనం ఇవ్వాల్సిందే అన్నారు.జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో సీసీ రోడ్లను శంకుస్థాపన చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నియోజకవర్గం లో సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడి రాజు ను పరామర్శించిన జమాల్ ఖాన్

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన మండల టీడీపీ నాయకులు మామిడి రాజు ను, శనివారం రేఖపల్లి లోనీ ఆయన నివాసం వద్ద చింతూరు ఆయుర్వేద వైద్యుడు, జెకేసి ట్రస్ట్ అధినేత జమాల్ ఖాన్ గురువారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన త్వరగా కోలుకోవాలని, పార్టీకి సేవలందించాలని జమాల్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం మండలం టిడిపి సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, సర్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన పొడుత్తుల సత్యవతి కుటుంబానికి జమాల్ ఖాన్ ట్రస్ట్ ఆర్థిక సాయం

ప్రజాభూమి, వి.ఆర్.పురం




మండల పరిధి వడ్డే గూడెం గ్రామానికి చెందిన ఓర్తుల సత్యవతి అనే వృద్ధురాలు అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులకు చింతూరు ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్, జేకేసి ట్రస్ట్ తరుపున 5000 రూపాయలు ఆర్థిక సాయంనీ గురువారం ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మృతురాలి మాట్లాడుతూ నిరుపేదలు అయిన మాకు చేసిన ఈ సహాయం అపన్న హస్తం అందిందని, ఈ సందర్భంగా జామల్ ఖాన్ కి కృతజ్ఞతలు తెలజేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు, సర్ఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మొదలయింది. సాయంత్రం నాలుగు గంటల వరకు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఎన్నికల నిర్వహణ అధికారి, స్థానిక తహసిల్దార్ చలపతిరావు మాట్లాడుతూ మండలంలో 339 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును కలిగి ఉన్నారని చెప్పారు. ఈ ఎన్నికలలో 302 మంది ఉపాధ్యాయుల తమ ఓటు హక్కును వినియోగించుకోగా, 37 మంది ఓటు హక్కును వినియోగించుకోలేదని తెలిపారు. మొత్తం ఓట్లలో పోలైన ఓట్లు 89.09%గా చెప్పారు.

## బిజెపిని బలోపేతం చేయడమే ధ్యేయం
### జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాతి ప్రసాద్

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలోని జీలుగుమిల్లి మండలంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ అన్నారు. మండలంలో ముందుకు సాగుతామని, కమిటీల ద్వారా గ్రామాలలో పార్టీని బలేపేతం చేస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్రాల ఆధ్వర్యంలో పార్టీ ముందడుగు చేస్తుందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రానున్న రోజులలో క్రియాశీలక సభ్యతలతోపాటు, అంతర్గత సమావేశాలు నిర్వహించి పార్టీని పార్టీని ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. జీలుగుమిల్లి మండలం దర్భ గూడెంలో నెప్రూరెడ్డి ఇంటి వద్ద క్రియాశీలక సమావేశం చాట్రాతి ప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీ కార్యక్రమం నిర్వహించారు . మహిళా మోర్చా , బీసీ మోర్చా,, ఎస్టి మోర్చా, మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో కమిటీలు నియమిస్తున్నట్లు చెప్పారు.

## మండలంలో ఉపాధ్యాయ యం.ఎల్. సి ఎన్నికలు ప్రశాంతం

ప్రజాభూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలో ఉపాధ్యాయ యం.ఎల్. సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 55 ఓట్లుకు 48 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 5 గురు అభ్యర్థులు పోటీ చేయగా ప్రధానంగా యూ. టి. యఫ్ బలపరిచిన అభ్యర్థి బొర్రా గోపీమూర్తి, కొన్ని సంఘాలు బలపరిచిన అభ్యర్థి గంధం నారాయణరావు మధ్య పోటీ నెలకొంది. మండలంలో ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు నాయకులు నల్లమోతుల సత్యనారాయణ, ఆచార్యులు,భూషణం, గోపాలరావు, మళ్ళనాగేశ్వరరావు, టోకూరి బలరాం, మరీదు శివ ప్రసాద్ ఉపాధ్యాయులు తమ అభ్యర్థులకు ఓట్లు వేసేలా ప్రచారం చేసారు.ఓట్ల లెక్కింపు కాకినాడలో ఈ నెల తొమ్మిదవ తేదిన లెక్కిస్తారు. ఎలిమినేట్ పద్దతిలో లెక్కిస్తారు.

## రూ.5.65 లక్షల కోట్ల అంచనా వ్యయంతో 145 గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టులకు అనుమతి

- కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వెల్లడి.
- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా బదులిచ్చిన మంత్రి.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లు, అంత కంటే ఎక్కువ ఖర్చుతో రూ. 5.65 లక్షల కోట్ల అంచనా వ్యయంతో 145 ప్రాజెక్టులను ఆమోదించిందని, వీటిలో రూ.2.84 లక్షల కోట్ల వ్యయంతో 78 నూతన గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు, రూ.2.81 లక్షల కోట్ల వ్యయంతో 67 బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నట్లు కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటించారు.
దేశంలో ఆయిల్, నేచురల్ గ్యాస్ కంపెనీల ద్వారా గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేసిందని, ఈ ప్రాజెక్టల ఏర్పాటుకు అనుమతులు, ప్రాజెక్టుల స్థాపనలో నిబంధనలను ఉల్లంఘిస్తున్న కంపెనీలను గుర్తించడానికి



కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి హర్దీప్ సింగ్ పూరి లిఖిత పూర్వకంగా బదులిచ్చారు.
గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ ఏర్పాటుకు సంబంధించి సంబంధిత చమురు, గ్యాస్ కంపెనీ బోర్డులు నిర్ణయం తీసుకుంటాయని, తద్వారా ప్రభుత్వ పాత్ర సులభతరం చేశామని, గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టల ఏర్పాటుకు వాటి స్వభావాన్ని బట్టి పర్యావరణం, అటవీ, కోస్టల్ రెగ్యులేటరీ జోన్ ( సి ఆర్ జెడ్ ), వన్యప్రాణుల క్లియరెన్స్ తీసుకోవాలని, భూ సేకరణ, మార్గం హక్కు ( ఆర్ ఓ డబ్ల్యు ), వినియోగ హక్కు ( ఆర్ ఓ యు ), పేలుడు, భద్రతకు సంబంధించిన అనుమతులు తీసుకోవాల్సి ఉందని మంత్రి సమాధానం ఇచ్చారు.
2014 నుండి రూ.4.86 లక్షల కోట్ల అంచనా వ్యయంతో రూ.100 కోట్లు, అంతకంటే ఎక్కువ వ్యయంతో మొత్తం 379 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, వీటిలో రూ.2.52 లక్షల కోట్ల వ్యయంతో కూడిన 225 గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులు కాగా, రూ.2.34 లక్షల కోట్ల వ్యయంతో కూడిన 154 బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టులు ఉన్నాయని మంత్రి తెలిపారు.
ఆయిల్ & గ్యాస్ సి పి ఎస్ సి ల ప్రాజెక్టల అమలు స్థితిని అంచనా వేయడానికి పటిష్టమైన ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టమ్ కలిగి ఉందని, ఆన్‌లైన్ ప్రాజెక్ట్ మానిటరింగ్ పోర్టల్ ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ప్రాజెక్టలను సకాలంలో పూర్తి చేయడం కోసం ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని మంత్రి బదులిచ్చారు.

## నేల, నీరు ప్రాణికోటి జీవనానికి మూలం: మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం

ప్రాణికోటి జీవనమనుగడకు నేల, నీరు మూలాధారమని మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు అన్నారు. మండలంలోని విప్పలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో గురువారం ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రపంచ నేల దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మన భూగ్రహం మనుగడ మట్టి (నేల)తో ఉన్న విలువైన సంబంధం పైనే ఆధారపడి ఉంటుందన్నారు. మానవులకు కావలసిన ఆహారం 95% పైగా నేలలనుండి వస్తుందని, మొక్కలకు అవసరమైన సహజంగా లభించే 18 రసాయన మూలకాలలో 15 నేలల నుండే అందుతాయని తెలిపారు. వాతావరణ మార్పులు, మానవ కార్యకలాపాల నేపథ్యంలో నేలలు క్షీణించబడు



తున్నాయని తెలిపారు. రెండు నుండి మూడు సెంటీమీటర్ల మట్టిని ఉత్పత్తి చేయడానికి ప్రకృతికి వెయ్యి సంవత్సరాలు పడుతుందని వివరించారు. స్థిరమైన నేల నిర్వహణ ద్వారా 58% వరకు ఆహారాన్ని ఉత్పత్తి చేయవచ్చని చెప్పారు. 2050 సంవత్సరం నాటికి ప్రపంచ ఆహార అవసరాలను తీర్చడానికి ప్రస్తుతం ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను 60 శాతం వరకు పెంచవలసి ఉంటుందని అన్నారు. ప్రపంచ నేల దినోత్సవం డిసెంబర్ ఐదో తారీఖున ప్రపంచ అన్ని దేశాలు కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రపంచ నేల దినోత్సవం ఆహార భద్రత, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు మరియు మానవ శ్రేయస్సు కోసం నేల నాణ్యత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం ప్రపంచ నేల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకురాలు ఉదయభాను, పాఠశాల ఉపాధ్యాయులు భార్గవి, దీపక్ , విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం కుంతీదేవి ఉత్సవానికి జమాల్ ఖాన్ బియ్యం వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



కూనవరం మండలం టేకులబోరు గ్రామంలో గత నెల రోజులుగా జరుగుతున్న కుంతీదేవి ఉచ్చ వానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమల్ ఖాన్ కింటన్నర బియ్యం గురువారం అందజేసారు. ఈ సందర్భంగా జామల్ ఖాన్ మాట్లాడుతూ పండుగలు ఉచ్చ వాలు మనమధ్య మన ఐక్యత కొరకు వస్తుంటాయని, సమిష్టి తత్వం, బందాలు బలపడి అందరూ ఆనందంగా ఉండేందుకు దోహదపడతాయని అన్నారు. కూనవరం మండలంలో చరిత్ర అన్నవాళ్లు కలిగిన అరుదైన కుంతీదేవి ఆలయం ఉండటం ఎంతో గొప్పవిషయమని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూనవరం మండల పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాష్ రావు, సీనియర్ నాయకులు చెలికాని ఉమామహేశ్వరరావు, బండారు సాంబయ్య, ఎడ్ల రాంబాబు, మెకానిక్ వెంకన్న, వెంకటేశ్వర్లు , చింతూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల శ్రీరామ్, పసుపులేటి సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ డిపార్ట్మెంట్ సమస్యలు పరిష్కరించండి
### - ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్

ప్రజా భూమి చింతూరు



ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చింతూరు డివిజన్ కమిటీ అధ్వర్యంలో చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ని మరియు చింతూరు డివిజన్ డిప్యూటీ డి యం హెచ్ ఓ కి అసోసియేషన్ సభ్యులు కలిసి డివిజన్ లో మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది
గత 4 సం రాలు నుండి సీనియర్ అసిస్టెంట్స్ లేకపోవడం వలన ఉద్యోగులు సర్వీస్ విషయాలకి సంబంధించి అనేక ఇబ్బందులు పడుతున్నారు పీహెచ్ సి లలో ముగ్గురు మాత్రమే స్టాఫ్ నర్సెస్ ఉండటం వలన ఒకరు సెలవు మీద వెళితే మిగిలిన ఇద్దరు 12 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుంది కాబట్టి అదనంగా ఇంకా ఒక స్టాఫ్ నర్సు ను ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరటం జరిగింది సచివాలయం ఏ.ఎన్.ఎం ఉద్యోగస్తులను పంచాయతీ రాజ్ శాఖ అదనపు వర్కులను చేయించడం (పెన్షన్లు ఇవ్వడం, హౌస్ సర్వే చేయడం, వంటివి చేస్పిస్తున్నారు అలా చేయకపోతే జీతల ఆపేస్తామని డి డి ఓ ( పంచాయితీ కార్యదర్శి ) లు బెదిరించడం జరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ వారు ఏ ఎన్ ఎం లను వేరే ఇతర పనులు చెపించవద్దు అని చెప్పి కలెక్టర్లకు మరియు డి యం హెచ్ ఓ లకి లెటర్ పంపించిన వాటి అమలు చేయకుండా ఏ ఎన్ ఎం లను పింఛను పంపిణీ చేయించడం, ఇంటి సర్వేలు చెపించడం లాంటివి చేస్తున్నారు , దీని వలన హెల్త్ డిపార్ట్మెంట్ కార్యక్రమాలకి ఇబ్బంది కలుగుతుంది అత్యవసర సేవల చేయడంతో ఆటంకం కలుగుతుంది కాబట్టి ఆంధ్రప్రదేశ్,కమీషనర్ అఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు ఇచ్చిన గైడ్ లైన్స్ ఆధారంగా చేసుకొని కలెక్టర్ లు మరియు ఐటిడిఎ పీవో లు అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఏ ఎన్ ఎం లకు వేరే పనులు చెపించకుండా చూడాలనీ కోరటం జరిగిందని అన్నారు ఇవే కాకుండా 11 రకాల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేయడం జరిగింది తెలీయ జేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు టి జోగారావు, రాష్ట్ర కోశాధికారి కరక అర్జున్, డివిజన్ అధ్యక్షులు తోడం కోటేశ్వర రావు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అది లక్ష్మీ, దివిజన్ సహాయ కార్యదర్శి బి శశికళ, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు

## నతరత్నకళా మందిర్ సేవలు ప్రశంసనీయం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



నతరత్న కళా మందిర్ సంస్థ చేస్తున్న సాంస్కృతిక సేవలు అభినందనీయమని సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. కాకినాడ ఒక కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ సినిమా నటుడు హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు నటరత్న కళామందిర్ చంద్రమౌళి, తురగా సూర్యరావు బాలకృష్ణ కు స్వాగతం పలికినారు.సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్బంగా బాలకృష్ణ మాట్లాడుతు నటరత్న కళా మందిర్ ద్వారా ఎన్నో కార్యక్రమలు చేస్తున్న చంద్రమౌళి,తురగా సూర్యారావుని అభినందించినారు. ఈ కార్యక్రమం లో తురగా సూర్యారావు,ఎంఎస్. కుమార్,పి. గోపికృష్ణ వున్నారు.

## ప్రశాంతంగా మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు



ప్రజాభూమి,టి. నరసాపురం .

మండలంలో నిర్వహించిన ఉపాధ్యాయ ఎంఎల్ సి ఎన్నికల ఓటింగ్ గురువారం ప్రశాంతంగా జరిగాయి స్తానిక ఎంపియుపి పాఠశాలలో నిర్వహించిన ఎంఎల్సి ఓటింగ్ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సాగింది. మండలంలో మొత్తం 35 ఓట్లు ఉండగా 32 మంది ఓట్లు పోలయ్యాయని మిగిలిన 3 ఓటర్లలో ఒకరు మృతి చెందినట్లు, ఇద్దరు హాజరు కాలేదని పోలింగ్ బూత్ అధికారులు తెలిపారు. కాగా ఉదయం 12 గంటలలోపు కేవలం ఏడుగురు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం మిగిలిన వారు కూడా ఓటుహక్కు వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు అయితే మండలంలో తక్కువ ఓట్లు ఉండడంతో పోలింగ్ బూత్ వద్ద ఎటువంటి సంఘటనలు జరగలేదని ప్రతిఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారని అధికారులు తెలియజేశారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

ప్రజాభూమి,వి.ఆర్.పురం

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మండల కేంద్రమైన విఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గురువారం ప్రశాంతంగా జరిగింది. జరిగిన ఈ ఎన్నికల్లో 23 మంది ఓటర్లకు గాను 22 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తాసిల్దార్ సరస్వతి తెలిపారు. హై స్కూల్ వద్ద జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పూర్తి బందోబస్తును నిర్వహించారు. ఎన్నికల కేంద్రాన్ని చింతూరు ఐటీడీఏ పీవో భరత్ అపూర్వ, డి.ఎస్.పి పంకజ్ మీన, ఎటపాక సీఐ కన్నప్ప రాజు, తదితరులు ఉన్నతాధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ప్రజాభూమి
కాకినాడ

# నేటి నుండి తాటిపర్తి లో షష్టి ఉత్సవాలు



ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 87వ షష్టి ఉత్సవాలు శుక్రవారం నుండి నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కుంపట్ల సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ షష్టి ఉత్సవాల్లో భాగంగా 6వ తేదీ శుక్రవారం స్వామివారు, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలను చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అంకురార్పణ, ధ్వజారోహణ నిర్వహిస్తామన్నారు. 7వ తేదీ శనివారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి సందర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంలు నిర్వహిస్తామని సాయంత్రం 6 గంటలకు దైవజ్ఞ రత్న ఆకొండి వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులచే స్వామి వారి దివ్య కళ్యాణం నిర్వహిస్తామని వివరించారు. 11వ తేదీన మయూర వాహనంపై శ్రీ స్వామి వారు, అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహిస్తామని, 12వ తేదీన శ్రీ అపర్ణ పుష్కరిణిలో తెప్పోత్సవం రాత్రికి శ్రీ పుష్పయాగం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని షష్టి ఉత్సవాలను విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ కోరారు.

# పిఠాపురం రైల్వే యూనియన్ ఎలక్షన్

## - దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం పిఠాపురం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో పిఠాపురం రైల్వే యూనియన్ ఎలక్షన్ కి జరుగుతున్న సమయంలో ఏ విధమైన అవంతినీయ సంఘటనలు లేకుండా కార్మికులంతా ఏకగ్రీవంగా డి ఎం ఆర్ కె ఎస్ ఓటు వేసి దానిని అత్యంత మెజార్టీతో గెలిపించి పోతున్నారని విశ్వసనీయం వర్గాలు చెబుతున్నాయి అలాగే గెలుపు బాటలో ముందున్నట్టుగా డి ఎం ఆర్ కె ఎస్ పిఠాపురం బ్రాంచ్ సెక్రటరీ సిహెచ్ రమేష్ చైర్మన్ సి వీరబాబు బిఎమ్ఎస్ ఏపీ రాష్ట్ర కార్యదర్శి డిఎంఆర్ఎఎస్ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ సహకార వ్యవస్థాపకులు రామచంద్రరావు పాల్గొని సంఘం భావం తెలియజేశారు

# చొక్కా అబ్బాయి కుటుంబ సభ్యులను పరామర్శించిన మత్స్య కార నాయకులు



ప్రజా భూమి తుని

తొండంగి మండలం ఎల్లయ్య పేటకు చెందిన చొక్కా అబ్బాయిఈరోజు యల్లయ్య పేట గ్రామానికి చెందిన చొక్కా అబ్బాయి చీరాలలో మృతి చెందినారు కావున ఆయన కుమారుడు చొక్కా రాజు, వారి కుటుంబాన్ని పరామర్శించిన కాకినాడ జిల్లా టీడీపీ మత్స్యకారుల అధ్యక్షులు కోడా వెంకటరమణ,టీడీపీ సీనియర్ నాయకులు కోడా అప్పలరాజు,33 మత్స్య కారుల గ్రామాల ప్రెసిడెంట్ చొక్కా అప్పారావు, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ చొక్కా సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు చొక్కా రాజు, ఈశ్వరరావు తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# అమలాపురంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ పోటీలు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం కోచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలోది 08/12/2024 న ఆదివారం ఉదయం 9 గంటల నుండి సబ్ జూనియర్ ఆర్చరీ ఇండియన్ రౌండ్. రికర్వ్. కాంపౌండ్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఆర్చరీ ఛాంపియన్ పోటీలు అమలాపురం సర్ సీవీ రామన్ హైస్కూల్లో జరుగుతున్నవి ఆర్చర్ జనవరి నెల 1 తారీకు 2007వ సంవత్సరం తర్వాత జన్మించిన వారై ఉండాలి మరిన్ని వివరములకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జై ఎన్ ఎస్ గోపాలకృష్ణ పి లక్ష్మణరావు సంప్రదించండి

# సముద్రంలో వేసిన పైప్ లైన్ తక్షణమే తొలగించాలి రోడ్డుపై బైఠాయించిన మత్స్యకారులు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు. కొత్తపల్లి సముద్రతీరంలో ఫార్మా,బల్క్ కంపెనీలు వేస్తున్న పైపులైన్లు తక్షణమే నిలిపివేయాలని లేనిపక్షంలో ఉద్యమం చేస్తామని మత్స్యకార నాయకులు తెలిపారు గురువారం పొన్నాడ పంచాయతీ పరిధిలో ఉన్న కోనపాపేట రహదారిపై బేటాయించి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మత్స్కార నాయకులు మాట్లాడుతూ సముద్ర తీరంలో ఫార్మా కంపెనీలు వేస్తున్న పైప్ లైన్లు ద్వారా సముద్ర జలాలు కలుషితమైతే మత్స్య సంపద అంతరించిపోతుందని రానున్న రోజుల్లో మత్స్యకారులుకు జీవనోపాధి ఉండదని తెలిపారు పైప్లైన్లు తొలగించలేని పక్షంలో ప్రతి మత్స్యకార కుటుంబానికి నెలకి 20000 అందుకోవాలని అలాగే మత్స్యకార కుటుంబాల్లో చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి మత్స్యకార గ్రామాల్లో మత్స్యకారులకు ఆసుపత్రులు నియమించి ఉచితంగా వైద్యం అందించాలని అన్నారు లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేసి సముద్రంలో వేస్తున్న పైప్ లైన్లు తొలగించడం జరుగుతుందని మత్స్యకారులు హెచ్చరించారు ఈ సందర్భంగా బాధ్యత మత్స్యకారులతో కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ మత్స్యకారులతో చర్చలు జరిపారు ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టర్, అరబిందో యాజమాన్యంతో కాకినాడలోసమావేశం ఏర్పాటు చేసే విధంగా చూస్తామని సమస్యలు ఉంటే సమావేశంలో చర్చిందామని తెలిపారు దీంతో తాత్కాలికంగా మత్స్యకారులు ఆందోళన నిర్మిస్తున్నట్లు తెలిపారు

# దాతృత్వాన్ని దానగుణాన్ని చాటుకున్న విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ అలీష

## ప్రతి ఒక్కరూ ఇంటి ముందు ఒక మొక్కను నాటండి






ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురంలోని విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం డాక్టర్ ఉమర్ అలీషా గురుజీ వారిని పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి గురువు ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం యూనియన్ సంక్షేమ నిధికి పీఠాధిపతి లు డాక్టర్ ఉమర్ అలీషా గురువు వరిల్లు పదివేల నూట పదహారు రూపాయల నగదును అందించి వారి దాతృత్వాన్ని దాన గుణాన్ని చాటుకున్నారు... ఈ సందర్భంగా పీఠాధిపతులు డాక్టర్ అమర్ అలీషా మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతర శ్రామికులని కులమతాలు రాగద్వేషాలు లేని నిస్వార్థ ప్రజల పక్షాన నిలబడే కలం యోధులని అలాంటి జర్నలిస్టులు అందరూ కలిసి ఒక సంఘంగా ఏర్పడటం చాలా సంతోష దాయకమైన విషయమని తమ పీఠం తరపున పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ కు ఎప్పుడు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని. ప్రజా సంక్షేమం కోసం ఊరు బాగు కోసం జర్నలిస్టులు తమ ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కలిసి ముందుకు ప్రయాణం చేస్తూ పిఠాపురంలో పలు బృహత్తర కార్యక్రమాలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తామని, నా మొక్క నా శ్వాస అనే నినాదంతో దశాబ్దాలుగా ఎన్నో పట్టణాలు పల్లెల్లో లక్షలాది మొక్కలను నాటుతూ స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించేలా, వాయు కాలుష్యాన్ని నిర్మూలించేలా నిరంతరం ఒక మహా యజ్ఞం గా సమస్త మానవాళికి మంచి చేసే విధంగా డాక్టర్ అమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అనేక సేవా కార్యక్రమాలను ఆధ్యాత్మిక కార్యక్రమాలను సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, కులమతాలకు అతీతంగా రాగద్వేషాలకు అతీతంగా ప్రతి మానవుడు తోటి వారిలో పరమాత్మను దర్శిస్తూ సర్వాంతర్యామి అంతట తానై ఉన్నాడని గ్రహించి సమస్త విశ్వశాంతిని ఆకాంక్షించే విధంగా విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పాలని ముందుకు సాగుతోంది అని అలాంటి ఈ పీఠంలో పీఠం చేస్తున్న సేవా ఆధ్యాత్మిక కార్యక్రమాలను విశ్వవ్యాప్తం గా ప్రజలలోకి తీసుకువెళ్లడానికి జర్నలిస్టులు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాయుడు శ్రీనుబాబు, సెక్రటరీ వేగా న్యూస్ శ్యాంప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ బళ్ళారి సురేష్,జాయింట్ సెక్రెటరీ రాయుడు శ్రీను, కోశాధికారి కొమ్మనాపల్లి రామకృష్ణ కార్యవర్గ సభ్యులు పీఠం కన్వీనర్ పేరూరు సూరిబాబు పీఠం రమేష్ భాస్కర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకంగా చెందుర్తి రహదారి మరమ్మత్తు పనులు:పూర్తిస్థాయిలో పూడ్చని గుంతలు

ప్రజాభూమి, గొల్లప్రోలు





రహదారుల నిర్మాణం, మరమ్మత్తు పనులకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నా కాంట్రాక్టర్లు,అధికారుల నిర్వాకం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టకపోవడంతో నిర్మించిన కొద్ది రోజులకే రోడ్లు శిధిలమ వుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గొల్లప్రోలు శివారు జాతీయ రహదారి నుండి చెందుర్తి గ్రామానికి వెళ్లే రహదారి ధ్వంసం కావడంతో వారం రోజుల క్రితం మరమత్తు పనులు చేపట్టారు. దాదాపు 3.4 కిలోమీటర్ల మేర సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు మరమ్మత్తు పనులు నిర్వహించారు. పనులు నిర్వహించి పట్టుమని పది రోజులు కూడా కాకుండానే రోడ్డుపై గుంతలు ఏర్పడటంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పలు చోట్ల గుంతలను పూడ్చిపెట్టకుండా తూతూ మంత్రంగా మరమత్తు పనులు ముగించారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి . సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారం పనులు నిర్వహించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పనులలో నాసిరకం తారు, మెటీరియల్ వినియోగిం చడం తారును తగు మోతాదులో కలపకపోవడం తో రోడ్డు తక్కువ కాలంలోనే శిధిలావస్థకు చేరుకునే అవకాశముందని పలువురు తెలిపారు. అలాగే గతంలో కూడా రెండు పర్యాయాలు లక్షలాది రూపాయలు వెచ్చించి ఈ రోడ్డుకు మరమత్తు పనులు నిర్వహించగా కొద్ది రోజులలోనే శిధిలమయ్యిందని ఇప్పుడు కూడా నాసిరకంగా పనులు నిర్వహించడంతో మరల శిధిలావస్థకు చేరుకునే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉన్న తాధికా రులు తక్షణమే చెందుర్తి రోడ్డుమరమ్మత్తు పనుల నాణ్యత పై విచారణ నిర్వహించాలని పలువురు కోరుతు న్నారు.

# ఘనంగా పార్థివ శివలింగం పూజ





ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో కర్నాకుల శివ తాత పామాయిల్ తోటలో శివాలయ%శీ% పురోహితులు చంద్రమౌళి సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో కర్నాకుల శివతాత దంపతులు పీటల మీద కూర్చుని పార్థివశివలింగ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు శర్మ మాట్లాడుతూ పుట్ట మట్టితో శివలింగాన్ని తయారుచేసి, దానికి ప్రాణ ప్రతిష్ట పోసి, పంచామృతాలతో, విభూదితో అభిషేకములు చేసి, అనంతరం పూజలు నిర్వహిస్తామన్నారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం వెళ్లిన మూడవ రోజున ఈ పార్థివ శివలింగ పూజ జరిపించడం జరుగుతుందన్నారు. ఈ పార్థివ శివలింగం పూజ చేయడం వలన ఆ పొలానికి సంబంధించిన కుటుంబ సభ్యులు, మరియు గ్రామ ప్రజలు ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో తులతూగుతారని ఆ ఉమా రామలింగేశ్వర స్వామి కరుణ కటాక్షాలు ఉంటాయని ఈ సందర్భంగా సుబ్బారావు శర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమములో కంటిపూడి సత్యనారాయణ,రామకుర్తి సత్తిబాబు, సిరిదెళ్ళ అబ్బులు, రామకుర్తి చిన్నబాబు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పార్థివ శివలింగ పూజ తిలకించి, అన్న సమారాధనలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక





ప్రజా భూమి గండేపల్లి .

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మండల కేంద్రమైన గండేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ప్రశాంతంగా జరిగాయని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా తహసిల్దార్ మాట్లాడుతూ మొత్తం మండలం లో 32 మంది ఓటర్లు ఉంటే 28 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమై మందకుడిగా సాగింది. అడిషనల్ ఎస్పీ ఎం జే వి భాస్కరరావు, పెద్దాపురం సీఐ క్రాంతి కుమార్ , గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణానికి ఎమ్మెల్యే సత్యప్రభకు ఆహ్వానం



ప్రజాభూమి శంఖవరం :

కత్తిపూడి గ్రామంలో వేంచేసియున్న స్వయంభూ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దివ్య కళ్యాణం ఈ నెల 7వ తేదీ శనివారం ఉదయం భక్తుల సమక్షంలో నిర్వహించుటకు ఆలయ కమిటీ నిర్ణయించింది. 7వ తేదీన షష్టి సందర్భంగా ఆలయం వద్ద మహా అన్నదానం నిర్వహించి, 15వ తేదీ వరకు మహోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్, ఉత్సవ కమిటీ చైర్మన్ లు గాబు గంగాధర్, కేళంగి హరినాథ్ తెలిపారు. స్వామి వారి కళ్యాణం పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభకు ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నేత వెన్నా శివ గురువారం షష్టి మహోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెన్నా శివ, గాబు గంగ, కేళంగి హరినాథ్ మాట్లాడుతూ కుమారస్వామి సర్ప రూపంలో భూలోకంలోకి అడుగిడిన రోజునే సుబ్రహ్మణ్య షష్టి అని, ఈ స్వామి ఆరాధన వల్ల పెళ్లి కాని వారికి వివాహం జరిగి సంతాన సౌభాగ్యం కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్థిల్లుతారని భక్తుల నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీలకర్ర త్రిమూర్తులు, తోట మణికంఠ, సత్తిబాబు, ఓరుగంటి శివ పాల్గొన్నారు.

# 22న గొల్లప్రోలు మండల పరిషత్ బడ్జెట్ సమావేశం




ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలు మండల పరిషత్ బడ్జెట్ సమావేశం ఈ నెల22న నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కర్రి స్వప్న తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ అరిగెల అచ్చియమ్మ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ సమావేశంలో పలు అంశములతో పాటు బడ్జెట్ పై చర్చించనున్నందున మండల పరిధిలో అందరూ ఎంపీటీసీలు, సర్పంచులు, నీటి సంఘం అధ్యక్షులు, అందరు మండల స్థాయి అధికారులు సమావేశానికి తప్పక హాజరు కావాలని ఎంపీడీవో కోరారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు సహజ వనరులు, మౌలిక సదుపాయాలు, మానవ వనరులు కార్యచరణ కమిటీ సమావేశం జరుగుతుందన్నారు.

# ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

ప్రజాభూమి, గొల్లప్రోలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ గురువారం గొల్లప్రోలులో ప్రశాంతంగా ముగిసింది. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గొల్లప్రోలు పట్టణ,మండల పరిధిలో 65 ఉపాధ్యాయు ఓట్లు ఉండగా 63 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా గంధం నారాయణరావు, పులుగు దీపక్,డాక్టర్ కవల నాగేశ్వరరావు,నామన వెంకటలక్ష్మి,బొర్రా గోపి మూర్తి స్వతంత్ర అభ్యర్థులిగా బరిలో ఉన్నారు. పి. ఆర్. టి. యు ఇతర ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి గంధం నాగేశ్వరరావు గొల్లప్రోలులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కాగా బొర్రా గోపి మూర్తికి యుటిఎఫ్ మద్దతుగా నిలిచింది.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ ప్రవీణ్ కు అభినందన వెల్లవ!



ప్రజాభూమి, రామచంద్రపురం.

ఏయిడ్స్ నిర్మూలన, అవగాహనలో విశేష కృషి చేసినందుకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ ప్రవీణ్ కి పలువురు అభినందనలు తెలియ చేశారు. పారామెడికల్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జే.ఏ.సీ .జిల్లా ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ ప్రవీణ్ రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపర్ డెంట్ విశేష కృషి చేశారని, జాతీయ, రాష్ట్ర స్థాయి అనేక అవార్డులు సాదించారని ఈసంధర్భంగా కొనియాడారు. అనేకమంది ప్రజలు ప్రాణాలు కాపాడడంతో పాటు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తన హయాంలో మంచి గుర్తింపు తీసుకొచ్చారని మాధవరపు కొనియాడారు. ఈ కార్యక్రమం లో వీఆర్వోల రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ, రిటైర్డు డిపిఎం వోలు గొల్లపల్లి కృష్ణ, బక్కి రవీంద్ర, డి.కృష్ణరావు, ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ కాటే సుబ్రహ్మణ్యం, వి. నాగేశ్వరారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## శ్రీస్వామివార్లకు లక్ష పత్రి పూజ అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజ!

### భీమేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారిణి భవాని.

ప్రజాభూమి, రామచంద్రపురం.



ద్రాక్షారామంలో వేంచేసియున్న శ్రీమాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మార్గశిర శుద్ధ చతుర్దశి (పాషాణ చతుర్ధశి) శ్రీ స్వామి వార్ల జన్మదినోత్సవం పురస్కరించుకుని ఈనెల 14వ తేదీ శనివారం పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారిణి అల్లు దుర్గా భవాని తెలిపారు. శనివారం ఉదయం 4:30 గంటలకు సుప్రభాత సేవ మేలు కొలుపు ఉదయం 5:00 గంటలకు తీర్థపుబింది ప్రాతఃకాలార్చన ఉదయం 5:30 నిమషాలకు వార్షిక లక్షపత్రి, లక్షకుంకుమ పూజకు ఆలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారిణి, స్థానిక శాసనసభ్యులు మంత్రి వాసంశెట్టి సుభాష్ లచే సంకల్పం గణపతి పూజ మహాన్యాసం ఏకాదశ రుద్రాభిషేకం తదుపరి శ్రీ స్వామి వార్లకు లక్షపత్రి పూజ శ్రీ అమ్మ వారికి లక్ష కుంకుమార్చన ఉదయం 9:00 గంటలకు అంగరంగ వైభవంగా స్వామి వారు నందివాహనం పై నగరోత్సవం మధ్యాహ్నం 12:00 గంటలకు స్వామి వార్ల మహానివేదనం వి సాయంత్రం 7:30 నిమషాలకు సోమవారం మండపం నందు స్వామి వార్ల ప్రదోష కాలార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 9:30 నిమషాలకు నీరాజన మంత్రపుష్పములు కవాట బంధనం కావున భక్త మహాశయులు విషయం గ్రహించి శ్రీ స్వామి వార్ల అమ్మ వార్లను దర్శించి వారి కృపకు పాత్రులు కావలిసిందిగా కోరుతున్నట్లు ఇవో భవానీ తెలియజేశారు.

## 20 వ రోజుకి చేరిన చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



గత 20 రోజులుగా మూసివేసిన ఫ్యాక్టరీని తెరిపించి తమకు ఉపాధి కల్పించాలని మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరి కార్మికులు ధర్నా గురువారం 20 వ రోజు చేరుకుంది. ఈ ధర్నా శిబిరాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ గత నెల 16 వ తేదీన జీడిపిక్కలు ఫ్యాక్టరీ యాజమాన్యం అర్ధాంతరంగా ఫ్యాక్టరీ మూసివేసి కార్మికుల పొట్ట కొట్టింది అన్నారు. గత 20 రోజులుగా కార్మికులు ఆందోళన నిర్వహిస్తున్న యాజమాన్యానికి కానీ, ప్రభుత్వానికి గాని చీమకుట్టినట్టు లేదన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తామని హామీలు గుప్పించిందన్నారు. ఉన్న ఫ్యాక్టరీలు మూతపడి ఉపాధి లేక కార్మికులు రోడ్డున పడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. వెంటనే ఫ్యాక్టరీని తెరిపించి 409 మంది కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు, కె చక్రధర్, సిహెచ్ గోవిందు, ధర్మాజీ, ఎస్ జయలక్ష్మి, అన్నపూర్ణ, నాగలక్ష్మి, జి వరలక్ష్మి, శివలక్ష్మి, టి దేవి, మహిళ కార్మికులు ఉన్నారు.

## పి డి ఎఫ్ ఎమ్మెల్సీలు సమస్యలపై పోరాడుతున్నారు.

### యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కె ఎస్ ఎస్ ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలపై మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోరాడుతున్న తీరు ప్రశంసనీయమని యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏలేశ్వరం విచ్చేశారు. ఓటింగ్ సరళిని పరిశీలించి అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ ప్రగతిశీల భావాలు కలిగిన పి డి ఎఫ్ ఎమ్మెల్సీలు సమస్యలపై పోరాడుతున్నారు అన్నారు. ప్రస్తుత చట్టసభల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రగతిశీల భావాల గల నాయకత్వం అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన వెంట సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు, ఏలేశ్వరం మండల సిపిఎం ప్రధాన కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, యు టి ఎఫ్ నాయకులు ఎం రాంబాబు, పి జోగిరాజు, జి సుందర్ రావు, జె సోమరాజు, ఎం వి మోహన్ రావు, సంజీవ్, ఆదివిష్ణు, రాజశేఖర్, నోమ్ము రాజు ఉన్నారు.



## నేటి నుంచి జిల్లావ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహణ..

**ముందుగానే ప్రకటించిన తేదీలో ఉదయం 9 గంటల నుంచి సంబంధిత రెవెన్యూ గ్రామంలో సదస్సులు ప్రారంభం..**

**ఏ గ్రామంలో ఏరోజు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారో అధికారులు ముందుగానే తెలియజేస్తారు..**

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



క్షేత్రస్థాయిలో భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి డిసెంబర్ 6 నుంచి 2025 జనవరి 8 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, మండల సర్వేయర్, ఎండోమెంట్స్ , వక్ఫ్ బోర్డ్ ,రిజిస్ట్రేషన్ ,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ల ప్రతినిధులతో కూడిన బృందాలు ప్రతి గ్రామంలో పర్యటించి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సంబంధిత సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారన్నారు. ప్రత్యేకంగా 22ఏ ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి భూ ఆక్రమణల పై సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారాలు పొందాలని ప్రజలకు సూచించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను గ్రీవెన్స్ రెడ్రెసెల్ పోర్టల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాడ్యూల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో షెడ్యూలు ప్రకటించి, సదస్సు నిర్వహణకు ముందే సదరు గ్రామానికి సంబంధిత అధికారులు సమాచార ఇస్తారన్నారు. భూ వివాదాలు తగ్గించేలా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని భూ సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయరని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత రెవెన్యూ గ్రామంలో ముందుగానే ప్రకటించిన తేదీలో ఉదయం 9 గంటలకు రెవెన్యూ సదస్సులు ప్రారంభమవుతాయన్నారు. సంబంధిత మండల తహసిల్దార్ రెవెన్యూ గ్రామంలో అన్ని ప్రాంతాలను పర్యటించి గ్రామసభ లేదా రెవెన్యూ సదస్సులు జరిగే ప్రాంతంలో ఈ సదస్సులు యొక్క ఉద్దేశం ఏమిటో ప్రజలకు వివరిస్తారన్నారు. అనంతరం ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి వారికి అక్నాలెడ్జిమెంట్ ఇస్తారన్నారు. వీలైతే సంబంధిత సమస్యకు సంబంధించి క్షేత్రస్థాయి విచారణ అక్కడే జరుపుతారని..లేనిపక్షంలో ఏ రోజున ఏ సమయంలో తహసిల్దార్ నేతృత్వంలోని బృందం విచారణ జరుపుతారో ప్రకటిస్తారన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో కొత్తగా తయారుచేసిన ఆర్ఓఆర్ను చదివి వినిపించి సమస్యలు ఏదైనా ఉంటే నమోదు చేసుకుంటారన్నారు. భూ సంబంధిత వివాదాలు గ్రామంలో ఏవైనా ఉంటే సంబంధిత వ్యక్తులు/సంస్థలు తహసిల్దార్ సమక్షంలో ఒక ఒప్పందానికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. రాష్ట్రస్థాయి బృందాలు రెవెన్యూ సదస్సులు అందిన ఫిర్యాదుల స్థితిగతులను ఆన్లైన్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలున్న ప్రజలు పాల్గొని తమ సమస్యలకు పరిష్కారాలు పొందాలని కలెక్టర్ తెలిపారు.

## నన్నయ వర్సిటీ యోగా జట్టు ఎంపిక

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజీయట్ యోగా మెన్ అండ్ ఉమెన్ కమ్ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్ ను నిర్వహించారు. గురువారం యూనివర్సిటీ యోగా హాల్ లో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి మెన్ అండ్ ఉమెన్ అభ్యర్థులు హాజరై తమ ప్రతిభను కనపరిచారు. పోటీల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్, స్పోర్ట్స్ బోర్డు ఇన్చార్జ్ సెక్రటరీ ఆచార్య జి.సుధాకర్ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు యోగా ఉపయోగపడుతుందని తెలిపారు. యోగాసనాలలో విద్యార్థులంతా పట్టు సాధించి, ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేయాలన్నారు. విశ్వవిద్యాలయ యోగా పోటీల్లో చక్కని ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయంలో యోగా పోటీల నిర్వహణకు సహకరించిన వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులకు కృతజతలు తెలిపారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో యోగా అందరూ అలవర్చుకోవాలని సూచించారు. యోగా పోటీలలో ప్రతిభ కనపరిచిన ఆరుగురు అభ్యర్థులు మరియు అదనంగా మరో ఇద్దరు మొత్తం ఎనిమిది మంది మెన్, ఎనిమిది మంది ఉమెన్ అభ్యర్థులను యూనివర్సిటీ టీమ్ గా ఎంపిక చేసారు. వారిలో యూనివర్సిటీ మెన్ టీమ్ గా ఎన్.కె.వి.టి.గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ రాజమండ్రి నుండి టి.సూర్య, జి.స్వామి, ఆకుల




శ్రీరామ డిగ్రీ కాలేజ్ తణుకు నుండి టి.పవన్ కుమార్, కె.పవన్ కుమార్, డి.మణికంఠ, జె.మణిసత్య, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ నుండి పి.సత్తిబాబు, ఎం.హరినంద కిషోర్ ఎంపిక అయ్యారు. యూనివర్సిటీ ఉమెన్ టీమ్ గా ఎస్.కె.ఎస్.డి.మహిళా కళాశాల తణుకు బి.భవని ప్రసన్న, బి.నాగలక్ష్మి దుర్గ, కె.జ్యోతి, ఎ.సౌమ్య నాగవల్లి, డి.ఎన్.ఆర్. కాలేజ్ భీమవరం సిహెచ్.మాధవి, ఆకుల శ్రీరామ డిగ్రీ కాలేజ్ తణుకు టి.లావణ్య, పి.నాగలక్ష్మి, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రాజమండ్రి కె.హర్షన దేవి ఎంపిక అయ్యారు. వీరు ఈ నెల 24 నుండి 27 వరకు కిట్ యూనివర్సిటీ భువనేశ్వర్ లో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా.కె.బాలసత్యనారాయణ, డా.ఎ.సత్యనారాయణ, అబ్జర్వర్ ఎల్.రమేష్, సెలక్షన్ కమిటీ మెంబర్స్ డా.శివశంకర్, ఇ.గౌరి అనూష, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు డా.బి.రామ్ గోపాల్, దేవిడ్, సుబ్రహ్మణ్యం, భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండలంలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏలేశ్వరం మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి ఆధ్వర్యంలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం క్యాంపైన్ గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులకు నేల ఆవశ్యకతను గూర్చి వివరించారు. 2002లో అంతర్జాతీయ సాయిల్ సైన్సెస్ యూనియన్ ఐ యు ఎస్ ఎస్ డిసెంబర్ 5 తేదిన నేల దినోత్సవం జరిపేందుకు తీర్మానం చేసింది. దీనిపై అవగాహన కలిగించేందుకే ఏటా డిసెంబర్ 5 తేదిన ప్రపంచ నేల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు పంచభూతాల్లో ఒకటైన నేల లేకపోతే ఈ ప్రపంచమే లేదని, సకల జీవరాశి మనుగడకీ నేల కీలకం అని తెలిపారు. కానీ మానవుని జీవన శైలి వల్ల మరియు రసాయన పద్ధతిలో ఎరువులు ఎక్కువగా వాడుతూ వ్యవసాయం చేయడం వల్ల నేల సారాన్ని కోల్పోతుంది అని తెలిపారు.ఇప్పటికీ మనం నేలను సంరక్షించకపోతే భావి తరాల మనుగడ ఆగమ్యగోచరంగా మారుతుంది. ఏటా నేల దినోత్సవం నాడు విద్యార్థులకు, ప్రజలకు దీనిపై అవగాహన కలిగిస్తున్నారు. నేలను కాపాడకపోతే చెట్లు పెరగవనీ పంటలు పండవనే విషయాన్ని గుర్తు చేయడం జరిగింది.ప్రస్తుతం భూమి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రోజూ లక్షల టన్నుల చెత్త భూమిపై పేరుకుపోతోంది. ప్లాస్టిక్ వాడకం భూమికి హానికరంగా మారింది. అంతటా



ఇదే పరిస్థితి. దీని వల్ల నేలలో సహజ సారం దెబ్బతింటోంది అని తెలిపారు. ప్రతి ఒక్కరం ఎంతో కొంత ప్రయత్నించడం ద్వారా నేలకు జరిగే నష్టాన్ని కొంతైనా తగ్గించవచ్చంటున్నారు భూ శాస్త్రవేత్తలు.నేలను సంరక్షించడం కోసం సంప్రదాయపద్ధతుల్లో పంటలు పండించాలని నీటి వృథాను తగ్గించుకోవాలని అడవుల పెంపకం ద్వారా భూసారం పెరుగుతుందని స్లోగన్స్ చెప్తూ ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు అధిక మొత్తంలో రైతులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి ఏర్పాట్లను పరిశీలించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో ఈనెల 7వ తారీఖున జరగబోయే సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠికి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ముస్తాబయింది. సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠికి సంబంధించి ఏర్పాట్లను తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ ఒక ప్రకటన విడుదల చేసారు.ఈనెల 7వ తారీఖున జరగబోయే సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠికి ఎంతో విశిష్టత కలిగిన రామచంద్రపురం సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకునేందుకు జగ్గంపేట నియోజకవర్గం నలుమూలల నుంచి భక్తులు వేలాదిమంది వస్తారని,వారికి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారని తెలియ చేశారు.అలాగే ప్రతిరోజు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి



ఆలయంలో హోమాలు,అభిషేకాలు, కళ్యాణాలు జరుగుతాయని తెలియజేయడం జరిగింది. అలాగే ఈ నెల 12వ తారీఖున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సష్టి సందర్భంగా రామచంద్రపురం గ్రామంలో 30 వేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని,ఈ అన్నదాన కార్యక్రమానికి వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది.

## కాకినాడలో వేగ జ్యుయలరీ షోరూం శుభారంభం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

నమ్మకం నాణ్యతలు ఆభరణాలుగా ఎన్నో ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రజల విశ్వాసం చూరగొన్న వేగ జ్యుయలర్స్ గురువారం కాకినాడ లోని బాలాజీ చెరువు సమీపంలో తమ 4 వ నూతన షోరూం ప్రారంభించినది. ఈ సరికొత్త షోరూం ను వేగ జ్యుయలర్స్ ప్రచారకర్త (బ్రాండ్ అంబాసిడర్) ప్రముఖ సినీ నటులు నందమూరి బాలకృష్ణ ప్రముఖ సినీతార సంయుక్త మీనన్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు నుంచి ప్రతి వేడుకకు మన అమ్మాయికి కొనే బంగారం విలువ ఆమె వయసు తోపాటు పెరుగుతూ వస్తుందని, బంగారమంటే ఖర్చుమాత్రమే కాదని అది భవిష్యత్తు తరాలకు సంపద అన్నారు. ఇక్కడ ఒక రకం మోడల్ చూపించమంటే వందల రకాలు చూపిస్తున్నారని ప్రముఖ సినీ నటి సంయుక్త మీనన్ సంతోషంగా అన్నారు. తమ నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సంస్థ యాజమాన్యం వనమా నవీన్, వనమా సుధాకర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ వేగ జ్యుయలర్స్ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన బంగారు ఆభరణములు అందిస్తూ వారి విశ్వాసం పొందినట్లు చెప్పారు. కాకినాడ పట్టణంలో తమ షోరూం ప్రారంభించటం చాల సంతోషంగా ఉంది అన్నారు. నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా ఈరోజు నుంచి డిసెంబర్ 12 వ తేదీ వరకు ప్రజలకు ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి ఆభరణం పైన వి ఏ 4.99 శాతం నుంచి 11.99 శాతం వరకు ఉంటుందని, బి ఐ ఎస్ హాల్ మార్క్ బంగారు



ఆభరణాలు మరియు సర్టిఫికేట్ తోటి డైమండ్స్ క్యారట్ ధర 50,999 రూపాయలు మాత్రమేనని వారు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్లను వినియోగించుకుని రాబోయే క్రిస్టమస్, న్యూ ఇయర్ మరియు సంక్రాంతి పండుగలను మరియు వివాహాది వేడుకలను మరింత ఆనందంగా జరుపుకోవాల్సినదిగా తెలియచేసారు. తమ షోరూం నందు సాంప్రదాయ ఆభరణాల నుండి ఆధునిక ఫ్యాషన్ ఆభరణాల వరకు చిన్న కాసు నుంచి భారీ వడ్డాణముల వరకు, ముక్కు పుడక నుంచి ముత్యాల హారాలు వరకు, ఎన్నో రకాల ఉంగరాలు, చెవి దుద్దులు, గాజులు, నక్లేసులు, బ్రాస్ లెట్స్ మొదలైనవి అన్ని వర్గాల వారికి అనువైనవి అందిస్తున్నాము అన్నారు. వధువు ధరించే ఆభరణాల నుంచి రోజు ధరించే ఫ్యాన్సీ ఆభరణాల వరకు, వివాహాల కోసమైనా లేదా బహుమతిగా ఇవ్వటం కోసమైనా ఇంట్లో జరిగే వేడుక ఏదైనా వేగ తోడుంటే అది మరపురాని మధురానుభూతిని కలకాలం నిలుపుతుందని వారు చెప్పారు.

## అకాల వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి: సిపిఐ డిమాండ్



ప్రజాభూమి పోరుమామిళ్ల: రైతుకు సాయం చేస్తామని, పెట్టుబడికి సాయం ఇస్తామని,కూటమి ప్రభుత్వం ఎలక్షన్ హామీగా ఇచ్చిన రైతులకు పెట్టుబడి సహాయం 20 వేల రూపాయలను ఇవ్వాలని, వర్షాలు వలన నష్ట పోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఐ మండల సమితి డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల సిపిఐ మండల సమితి ముఖ్య నాయకుల సమావేశం తిరుపతి రెడ్డి కాలనీలో కేశవ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ లు రైతులకు నష్టపరిహారం అందించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఎన్నికల ముందు చంద్రబాబు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏటా పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్టీఆర్ రైతు భరోసా పథకం కింద ఇచ్చే పెట్టుబడి సాయం గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు, అదేవిధంగా బద్వేల్ నియోజకవర్గం లో కలసపాడు, కాశి నాయన, పోరుమామిళ్ల, అట్లూరు ప్రాంతాలలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట రైతుల జాబితాను సిద్ధం చేయకుండా ఎంత మేరకు పంట నష్టం జరిగింది తెలుసుకోకుండా రైతుల పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో స్పష్టం అవుతుందన్నారు, కావున ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు మంజూరు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు జాకోబ్, చెన్నయ్య, శాఖ కార్యదర్శులు బెల్లం భాష, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు , రంగాచారి, గురమ్మ, ఆదెమ్మ, జ్యోతి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మదర్ థెరిసా సేవా రత్న అవార్డు అందుకున్న డాక్టర్ శ్రీనివాసులు




ప్రజాభూమి పోరుమామిళ్ల: మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లెస్డ్ బ్రయాన్ అనాధాశ్రమం నందు ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత చైర్ పర్సన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు, వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మేనేజింగ్ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, కలసపాడు సెంట్ ఆంటోనీ స్కూల్ కస్పాండెంట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం మదర్ థెరెసా విగ్రహమునకు పూలమాల వేసి కార్యక్రమాని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తా విజయ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా కడప జిల్లా పోరుమామిళ్ల ప్రాంతంలో సేవా కార్యక్రమంలో చురుగ్గా పనిచేస్తున్న ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దియ్యాల శ్రీనివాసులుకు మదర్ థెరిసా సేవా రత్న అవార్డుతో సత్కరించారు. వారికి స్ఫూర్తిదాయకంగా ఆత్మీయ జ్ఞాపక ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నాకు మదర్ థెరిసా సేవా రత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని నాపై మరింత బాధ్యతలు పెరిగాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన సుష్మ శ్రీ అందరినీ ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మదర్ థెరెసా ఫౌండేషన్ మెంబర్స్ చిత్తా ప్రజ్వలారెడ్డి , డాక్టర్ చిత్తా అమితారెడ్డి, భాష, కాజా రఫీ మురళి కళ్యాణి తదితరాలు పాల్గొన్నారు.

## సమస్యలు గుర్తించడానికి గ్రామ సభలు :ఏపీవో నరసింహులు



ప్రజా భూమి ఒంటిమిట్ట: సిద్ధవటం మండలంలోని, ఉప్పరపల్లి, లింగంపల్లి,కడ పాయపల్లె, ఎస్ రాజంపేట జ్యోతి, పొన్నవోలు, సిద్ధవటం,గ్రామ సర్పంచుల అధ్యక్షతన,గురువారం సామాజిక తనిఖీల గ్రామసభలు నిర్వహించారు 2023,24 సం, ఉపాధి హామీ పనులు తనిఖీల నిమిత్తం గ్రామసభలు నిర్వహించారు ఈ సందర్భంగా గురువారం ఏపీవో నరసింహులు మాట్లాడుతూ ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో భాగంగా కూలీలకు సంబంధించిన నగదు చెల్లింపులు రికార్డ్స్ పరిశీలించి డి ఆర్ పి లు గ్రామ సభలో తెలిపారని డిసెంబర్ ఆరవ తేదీన మండల హెడ్ క్వార్టర్ లో బీసీ బాలుర హాస్టల్లో ప్రజా వేదిక కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు కూలీలు ప్రతి ఒక్కరు కూడా100 రోజులు పనికి వెళ్లే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి అవగాహన కల్పించాలని అన్నారు కడ పాయపల్లె పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం ఉపాధి హామీ కూలీలు పనులకు వెళ్లాలని గ్రామంలో పనులు చేసేటప్పుడు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో డి ఆర్ పి లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎడ్ల బండి పై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు యాత్ర



ప్రజాభూమి పోరుమామిళ్ల: పరిగి మండలం శాసనకోట నుంచి యువరైతు నవీన్ రెడ్డి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసి ఎందుకు మంగళగిరికి చేపట్టిన ఎడ్ల బండి యాత్ర గురువారం పోరుమామిళ్ళకు చేరుకుంది. పోరుమామిళ్ల కు చేరుకున్న అతనికి జనసేన మండల నాయకుడు ఎక్కలూరి సిద్దు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అతనికి ఆశ్రయం కల్పించారు. వారు మాట్లాడుతూ. మంగళగిరి వరకు పాదయాత్ర చేసి రైతు సమస్యలపై పవన్ కళ్యాణ్ కు వివరిస్తామన్నారు.

## సీఐ ని కలిసిన బిజెపి నాయకులు



ప్రజాభూమి పులివెందుల టౌన్ పులివెందుల అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నరసింహులు ను గురువారం బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు దుశాల్వాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాలు, హత్యలు, ట్రాఫిక్ సమస్యలు, శాంతి భద్రతలు కాపాడాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై నవీన్ , పులివెందుల మండలాధ్యక్షులు మురళి , బిజెపి నాయకులురామాంజనేయులు , ఎమ్మార్పీఎస్ రామచంద్ర పాల్గొన్నారు.

## మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి పోరుమామిళ్ల: మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లెస్డ్ బ్రయాన్ అనాధాశ్రమం నందు ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత చైర్ పర్సన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు, వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మేనేజింగ్ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, కలసపాడు సెంట్ ఆంటోనీ స్కూల్ కస్పాండెంట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం మరియు మదర్ థెరెసా విగ్రహమునకు పూలమాల వేసి కార్యక్రమాని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తా విజయ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలోని 100కు పైగా స్వచ్ఛంద సేవకులను ఒక చోట చేర్చి వారికి స్ఫూర్తిదాయకంగా ఆత్మీయ జ్ఞాపకం ఇచ్చి సన్మానించడం చేపట్టిన మదర్ థెరెసా ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందించారు. వ్యయ ప్రయాసలకు తలంచకుండా ఎన్నో సమాజసేవ కార్యక్రమాలలో ఈ స్వచ్ఛంద సేవకులు ముందుంటున్నారని అటువంటి మిమ్మల్ని సన్మానించడం మా పూర్వ జన్మ సుకృతం అని పేర్కొన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్త రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో తరించి ఉన్న సేవామూర్తులను ఎప్పటికి






మర్చిపోమని వారి వెన్నంటి ఉంటూ ఎప్పుడు ప్రోత్సహిస్తూ ఉంటామని తెలియజేశారు. సమాజ సేవకుల కొరత ఎప్పటికీ ఉందని యువత ఇంకా ముందుకు రావాలని సమాజ సేవ చేయాలని పిలుపునిచ్చారు. వక్తల ఉపన్యాసం అనంతరం విచ్చేసిన స్వచ్ఛంద సేవకులు అందరికీ శాలు వాతో సన్మానించి చిరు ఆత్మీయ జ్ఞాపకాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన సుష్మ శ్రీ అందరినీ ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మదర్ థెరెసా ఫౌండేషన్ మెంబర్స్ చిత్తా ప్రజ్వలారెడ్డి , డాక్టర్ చిత్తా అమితారెడ్డి, భాష, కాజా రఫీ మురళి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# కడప ఉక్కు ఫ్యాక్టరీ లేదని చెప్పడం దుర్మార్గం

### కడప స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ పరిశీనలలో లేదని బీజేపీ చెప్పడం దుర్మార్గం

ప్రజాభూమి పోరుమామిళ్ల: పోరుమామిళ్ళ అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం ప్రజా సంఘాలు యువజన సంఘాలు సిపిఎం ఆధ్వర్యంలో కడప స్టీల్ ప్లాంట్ పరిశ్రమ లేదని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించడాన్ని దుర్మార్గం అంటూ సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ ఖండించింది ఈ సందర్భంగా సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా కడప జిల్లాలో నిర్మించాల్సిన ఉక్కు పరిశ్రమపై కేంద్ర మంత్రి ప్రకటన చాలా దుర్మార్గమని వారన్నారు వెనుకబడిన రాయలసీమ ప్రజలను మోసం చేయడమే బిజెపికి ఉందని వారి విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వెంటనే ప్రభుత్వ రంగంలోనే కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. కడప లో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ స్థాపన రాయలసీమ అభివృద్ధికి 16 డిమాండ్లతో కూడిన రాయలసీమ డిక్లరేషన్




నుబిజెపి 2018లో ఫిబ్రవరి 22న కర్నూల్ లో ప్రకటించినారుఅనీ వారన్నారు గత 15 సంవత్సరాలుగాలో ఉక్కు పరిశ్రమను కడపల నిర్మాణంపై హామీ ఇస్తూ వచ్చిన బిజెపి ఇలా మాట మార్చడం దుర్మార్గమైనటువంటి ఆలోచనని వారన్నారు రాష్ట్ర ప్రభుత్వం దీనిపై తన వైఖరి తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు తెలుగుదేశం జనసేన పార్టీ మద్దతు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి మేలు చేయకపోగా తీరని ద్రోహం చేస్తున్నారని వారు విమర్శించారు ఇప్పటికే విశాఖ ఉక్కు పరిశ్రమల ప్రైవేటుకరించేందుకు అన్ని విధానాలు ప్రయత్నిస్తుందని వారు పేర్కొన్నారు 2007 జూన్ 10న కడప ఉక్కు పరిశ్రమ మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు ఆ తర్వాత చంద్రబాబు నాయుడు 2018లో జగన్మోహన్ రెడ్డి 2019 2023లో శంకుస్థాపన చేశారని వారు అన్నారు రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా కడప జిల్లాలోని నిరుద్యోగులకు, యువకులకు, కార్మికులకు, ప్రజలకు ఉపాధితో పాటు అభివృద్ధి చెందుతుందని వారన్నారు కడప ఉక్కు ఫ్యాక్టరీ పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసించాలని దానికి ప్రజలను యువకులను ప్రజాతంత్ర వాదులను విద్యావంతులను నిరుద్యోగులను కార్మికులను అందర్నీ ఐక్యం చేసి ఉద్యమానికి సిద్ధం అంటూ ..రాయల సీమ ఉక్కు పరిశ్రమ ఉద్యమం పోరుబాట పెడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సుందరయ్య గుండాల శ్రీనివాసు కుసలూరి.రవి.బీబి లూర్దుమేరి వరలక్ష్మీ వరలక్ష్మి జమాల్ రామచంద్రయ్య ఓబులమ్మ పార్టీ సభ్యులు ప్రజాసంఘాలు కార్మికులు యువకులు పాల్గొంటున్నారు.

## చట్టా వ్యతిరేక పనులపై ప్రత్యేక నిఘా

**ఒంటిమిట్ట సిఐగా బాధ్యతలు చేపట్టిన టి బాబు - సీఐ అభినందనలు తెలిపిన ఓబినేని గురవయ్య**





ప్రజాభూమి ఒంటిమిట్ట: ఒంటిమిట్ట సిద్ధవటం మండల పరిధిలో ఆ సాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామని చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే శిక్షలు తప్పవని ఒంటిమిట్ట సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ టి బాబు అన్నారు ఈ సందర్భంగా ఒంటిమిట్టకు చెందిన ఓబినేని గురవయ్య సిఐ ని కలిసి అభినందనలు తెలిపారు దృశ్యాలతో సత్కరించారు ఈ సందర్భంగా సిద్ధవటం ఒంటిమిట్ట మండలానికి సంబంధించిన పరిస్థితులపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు ఒంటిమిట్ట కోదండ రామాలయం స్టేట్ టెంపుల్, మరియు యాత్ర స్థలం అయినందున డే అండ్ నైట్ ఎక్కువ మంది యాత్రికులు వస్తూ ఉంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని అన్నారు ప్రజలు కొత్త వ్యక్తులు సంచరించినట్టు అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ఇందుకు సహకరించాలని అన్నారు, వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ శివరామకృష్ణంరాజు కడప వి ఆర్ కు బదిలీపై వెళ్లడం జరిగింది.

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన గురుకుల పార్ట్ టైం ఉద్యోగస్తులు



ప్రజాభూమి, పులివెందుల ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ సొసైటీ నందు 1600 మంది రాష్ట్రవ్యాప్తంగా పార్ట్ టైం టీచర్స్ గా పని చేస్తున్న అందరూ గతంలో యువగళం పాద యాత్ర లో నారా లోకేష్ ను కలిసి వారి సమస్యల ను వివరించారు. అందులోని ముఖ్యమైన సమస్య అయినటువంటి పార్ట్ టైం టీచర్స్ యొక్క ఉద్యోగ భద్రత , జీతాల పెంపుదల పై యువగళం పాద యాత్రలో లోకేష్ ఇచ్చిన హామీని త్వరగా నెరవే ర్చమని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ టీచర్లు గురువారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి నీ ఆయన నివాసంలో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంగోపాల్ రెడ్డి మీ సమస్యను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే హామీని నెరవేరుస్తామని ఆయన వారికి భరోసా ఇచ్చారు.

## విద్యార్థుల దాడిలో ఉపాధ్యాయుడి ఇజాజ్ మృతి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం



ప్రజాభూమి పులివెందుల అన్నమయ్య జిల్లా రాయచోటి, జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి ఉపాధ్యాయుడు ఏజాజ్ పై విద్యార్థులు మరణించేలా దాడి చేయడం, తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసే విషయం, విద్యార్థులు విలువలు, విచక్షణ లేకుండా గురువుపై దాడి చేయడం సమాజానికి ఏ సందేశం అందిస్తుంది అని ఏపీ వైయస్సార్ టి ఏ ఉపాధ్యక్షులు సీకే వెంకట్నాథ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రుల పెంపక లోపమా, బాలల హక్కు అంటూ విద్యార్థులకు ఇస్తున్న స్వేచ్ఛనా, గురువులంటే విలువలేని పోకడ లా, హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు.యావత్తు ఉపాధ్యాయ లోకం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఘటనఉపాధ్యాయుడి మరణాన్ని చింతిస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా కనకమహాలక్ష్మి ప్రత్యేక పూజ



ప్రజాభూమి పోరుమామిళ్ల: పోరుమామిళ్ల పట్టణంలోనిశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు గురువారం ఆర్య సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘం నిర్వహణలో శ్రీ కనకమహాలక్ష్మి పూజ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారి పూజలో పాల్గొనడం జరిగింది మరియు భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్యసంఘం అధ్యక్షులు విశ్వనాధలు ప్రసాద్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాధా, సెక్రటరీ సుబ్రమణ్యం, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, సత్యనారాయణ, మిట్ట సుధీర్ పాల్గొనడం జరిగింది.

ఉపాధ్యాయుని మరణం దారుణం

## విద్యార్థులలో క్రమశిక్షణ, భయం లోపమే బాల నేరస్తులు అవ్వడానికి కారణం

### స్నేహిత అమృత సేవ సమితి అధ్యక్షుడు రాజు

ప్రజాభూమి పులివెందుల టౌన్ రాయచోటి లోని కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చోటు చేసుకున్న విద్యార్థుల గొడవ సద్దుమణిచే తరుణంలో విడిపిస్తున్నది విద్యా బుద్దులు నేర్పే ఉపాధ్యాయుడు అనే విచక్షణ మరచి, దాడికి దిగడం, ఇజాజ్ అహమ్మద్ అనే ఉపాధ్యాయుడు మృతి తో దేశానికి వెన్నెముక గా నిలవాల్సిన విద్యార్థులు బాల నేరస్థులు అవ్వడానికి కారణాలు ఏమిటో, లోపం ఎక్కడనో తెలుసుకోవాలి, జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయుడే బాలల మార్గ నిర్దేశకుడు. అలాంటి మార్గ నిర్దేశకుల పై విద్యార్థులు దాడికి దిగే స్థాయికి దిగజారే పరిస్థితులు రావడం చాలా బాధాకరం అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇవే పరిస్థితులు కొనసాగితే, విద్యార్థులలో క్రమశిక్షణ, భయం లోపిస్తే భవిష్యత్ తరాలకు చీకటి రోజులే అని, పిల్లలు ఎక్కువ సమయం గడిపేది తల్లిదండ్రులు.ఆ తరువాత ఉపాధ్యాయుల వద్దనే అని, పిల్లలు తప్పు చేస్తే దండించే క్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు స్వేచ్ఛ ఇవ్వాలని అప్పుడే విద్యార్థులకు విద్యా బుద్దులతో పాటు, క్రమశిక్షణ నేర్పించి, ఉత్తమ పౌరులు గా,ఉన్నత స్థాయికి ఎదిగేలా చేస్తారని అన్నారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం వైఎస్సార్‌జిల్లా


## పారా లీగల్ వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం పరిధిలో పారా లీగల్ వాలంటీర్ గా పనిచేసేందుకు ఆసక్తి ఉన్న యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ కంపల్లె శైలజ సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చట్టాలు పై ప్రజల్లో అవగాహన కల్పించే నిమిత్తం పారా లీగల్ వాలంటీర్ గా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పదవ తరగతి లేదా అందుకు సమాన విద్యార్హత కలిగి 18 సంవత్సరాల నిండిన యువతీ,యువకులు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 21వ తేదీ లోపు హిందూపురం మండల న్యాయ సేవాధికారి సంస్థ కార్యాలయానికి చేరేలా చూసుకోవాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మౌఖిక పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## గ్రామసభల ద్వారా భూ సమస్యలు - తహసిల్దార్

ప్రజాభూమి, ముదిగుబ్బ



నేటి నుండి మండలంలో జరుగనున్న గ్రామసభల ద్వారా భూ సమస్యలున్న రైతులు పరిష్కరించు కోవచ్చని తహసిల్దార్ నారాయణస్వామి తెలిపారు. గ్రామ సభలు జనవరి 8 వరకు మండలంలో జరగనున్నట్లు వాటి వివరాలు తెలియజేశారు. 6న గుంజేపల్లి, 10న దొరిగల్లు, 11న మల్లేపల్లి, టీఎన్ పాలెం, 12న సానేవారిపల్లి,13న నాగారెడ్డిపల్లి,17 మొలకవేమల, 18 మంగళమడక, చాగాపురం, 19 జొన్నలకొత్తపల్లి, ముక్తాపురం 20 బుధనంపల్లి, చిన్నకోట్లు, 24 మర్తాడు, 26 బండ్లపల్లి, 27 కొండగట్టుపల్లి, ఎల్లారెడ్డిపల్లి, దేవరగూడపల్లి, 31న ఎస్ బ్రాహ్మణపల్లి, సంకేపల్లి, జనవరి 2న బీడీమర్రి, గాండ్లవారిపల్లి, 3 తప్పెటవారిపల్లి, 7న పెద్దచిగుళ్లరేవు, ఉప్పలపాడు, 8న కొడవండ్లపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో గ్రామసభలు జరగనున్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఏపీఆర్ఎస్ పాఠశాల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి

### -ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్



ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం పట్టణ సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గురుకుల ఆశ్రమ పాఠశాలపై (ఏపీఆర్ఎస్) వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. పూర్వ విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విచారణకు వచ్చిన డిప్యూటీ కార్యదర్శి సురేష్ బాబు, వెంకటరమణలకు లిఖితపూర్వకంగా విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, ఏపీఆర్ఎస్ పాఠశాలలో అభివృద్ధిలో భాగంగా ఇతర వ్యవహారాల్లో జరిగిన అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని, అదే విధంగా పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లను అమ్మడం, అలాగే మరుగుదొడ్లు రిపేరి ఉందని నిధులు మంజూరు చేసుకుని దుర్వినియోగం చేయడం, విద్యార్థుల దగ్గర పనులు చేయించు కోవడం వంటి అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలన్నారు. అదే విధంగా పూర్వ విద్యార్థులు ఇచ్చిన విరాళాలు పక్క దారి మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి మురళీ పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయండి

ప్రజా భూమి ,లేపాక్షి

మండల పరిధిలోని పాఠశాలల్లో ఈ నెల ఏడవ తేదీన జరగనున్న తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి నాగరాజు పేర్కొన్నారు. ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో ఈ నెల ఏడున విద్యార్థుల తల్లిదండ్రుల తో పండుగ వాతావరణం లో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వారి పిల్లల ప్రోగ్రెస్ రికార్డులను కూడా చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో తల్లిదండ్రులతో పాటు పూర్వ విద్యార్థుల కూడా పాల్గొని విజయవంతం చేయాలని మీ నాగరాజు కోరారు

## 7న తిరుమలకు పాదయాత్ర

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కలియుగ వైకుంఠం తిరుమలకు ఈ నెల 7వ తేదీన పాదయాత్రగా బయలుదేరి వెళుతున్నట్లు తిరుమల, తిరుపతి పాదయాత్ర బృందం కన్వీనర్ భాస్కర్ తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన పేట వెంకటరమణ స్వామి ఆలయం నుండి ఉదయం 10.30 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం దాదాపు 400 పైగా భక్తులు కాలినడకన తిరుమలకు బయలుదేరనున్నట్లు ఆయన తెలిపారు. వారం రోజులపాటు కాలినడకన వివిధ గ్రామాల గుండా వెళ్లి ఈనెల 14వ తేదీన కలియుగ వైకుంఠం వెంకటేశ్వర స్వామిని దర్శించు కోవడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రను తిరుమల, తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి స్థానిక నాయకులు జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గారు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ మెంబర్ ఎంఎస్ రాజు ను కలిసి భక్తాదులకు వసతి వసతి సౌకర్యం, దర్శనం కోసం అవసరమైన ఏర్పాట్లు చేశారన్నారు.

## కార్మిక సమస్యలపై కమిషనర్ కు వినతి

ప్రజాభూమి, హిందూపురంటౌన్

పురపాలక సంఘ వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎఐటియుసి ఆధ్వర్యంలో కమిషనర్ సంఘం శ్రీనివాసులుకు వినతిని ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికులకు పని ముట్టు ఇవ్వక పోతే పనులు ఎలా చేస్తారన్నారు. వెంటనే కార్మికులకు అవసరమైన పని ముట్లు ఇవ్వాలన్నారు. దీంతో పాటు కార్మికులకు కల్పించాల్సిన ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## మట్టి సాంద్రతపై నవోదయ విద్యార్థులకు అవగాహన: ప్రతి విద్యార్థికి రైతు సమస్యలను తెలపాలి.

### నవోదయలో ప్రపంచ మట్టి ఆరోగ్య దినోత్సవం.

ప్రజా భూమి, లేపాక్షి

లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయ ప్రధాన ఆచార్యులు నాగరాజు ఆధ్వర్యంలో మట్టి సాంద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రపంచ మట్టి ఆరోగ్య దినోత్సవ సందర్భంగా నవోదయ విద్యాలయలో జరిగిన సమావేశంలో హిందూపురం వ్యవసాయ శాఖ ఏడి అలీ ఖాన్, డి ఆర్ సి ఏ డి ఏ సన్నావుల్ల, వ్యవసాయాధికారులు శ్రీలత, రవీంద్ర, రుమానా బేగం, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవోదయ ప్రధాన ఆచార్యులు నాగరాజు మాట్లాడుతూ, రైతులు తమ పంట పొలాలను జాగ్రత్తగా చూడాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకం అధికం కావడంతో భూమిలోని సాంద్రత పూర్తిగా తగ్గిపోయిందన్నారు. రైతులు తమ పొలాలకు చెరువు మట్టిని తోలడం తోపాటు పశువుల ఎరువుల వాడకం, సేంద్రీయ ఎరువుల




వాడకం పెంచాలన్నారు. అప్పుడే భూములు సారవంతంగా మారుతాయన్నారు. హిందూపురం ఏ డి ఏ .జి ఎం అలీ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి మట్టిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు
మట్టిని సారవంతంగా చేసేందుకు చేపట్టవలసిన చర్యలను విద్యార్థులకు వివరించారు. మట్టి సాంద్రతను పెంచేందుకు ప్రతి విద్యార్థి మట్టి ఆరోగ్య సంరక్షణపై చక్కటి అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం, రసాయనక ఎరువులను తగ్గించి, జలవినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు మట్టి సంరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు. రైతులు మాట్లాడుతూ, గతంలోని రైతుకు నేటి రైతుకు ఉన్న తేడాలని వివరించారు. విద్యార్థులు, యువ రైతులు వ్యవసాయ రంగంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యార్థులకు వ్యవసాయ రంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో మీ సిస్టర్ సేవలందించిన రైతులకు కూడా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు

## లక్ష సభ్యత్వాల నమోదే లక్ష్యం

- పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహులు
- సొంత ఖర్చులతో పేదలకు సభ్యత్వాల నమోదు
- అర్బన్ కార్యాలయంలో లక్ష రూపాయలు అందజేసిన లక్ష్మీ నరసింహులు

ప్రజాభూమి, అనంతపురము

స్థానిక అర్బన్ నియోజకవర్గంలో లక్ష సభ్యత్వాల నమోదే లక్ష్యంగా పని చేస్తున్నామని పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహులు అన్నారు. 10వ డివిజన్ లో ఇప్పటికే 500 సభ్యత్వాలు పూర్తి చేసినట్టు ఆయన వివరించారు. అయితే తమ కాలనీలో టీడీపీలో సభ్యత్వం తీసుకునేందుకు చాలా మంది ఉత్సాహం చూపుతున్నారని.. కానీ వారు సభ్యత్వ నమోదు రుసుము చెల్లించలేక పోతున్నారన్నారు. అందుకే తానే సొంత ఖర్చులతో సభ్యత్వాల నమోదు చేయిస్తున్నట్టు వివరించారు. ఇందుకోసం లక్ష రూపాయలను అర్బన్ కార్యాలయంలో టీడీపీ నాయకులు కోనంకి గంగారామ్, వ్యక్తిగత కార్యదర్శి శ్రీధర్ లకు అందించారు. సభ్యత్వ నమోదు ఉంటే రెండేళ్ల పాటు పేదలకు ఐదులక్షల వరకు బీమా



సౌకర్యం ఉంటుందన్నారు. వారంతా టీడీపీ వెంట ఎప్పటి నుంచో నడుస్తున్నారని అందుకే వారి కోసం తన వంతుగా సాయంగా ఇది చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మెంబర్షిప్ కోఆర్డినేటర్ విష్ణు, రజక ఫెడరేషన్ స్టేట్ డైరెక్టర్ పరమేశ్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, రాహుల్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బ మండలంలో నెలకొన్న డీలర్లసమస్యను పరిష్కరించాలి

### రేషన్ సకాలంలో ప్రజలకు పంపిణీ చేయాలి సిపిఐ నాయకులు

ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలో నెలకొన్న డీలర్లసమస్యను పరిష్కరించి తద్వారా రేషన్ సకాలంలో ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ నాయకులు తాసిల్దార్ నారాయణస్వామికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ఎదుట అరగంట పాటు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 6 మాసాలు దాటిన నేటికీ మండలంలో 24 డీలర్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఆయా ప్రాంతాల్లోని రేషన్ కార్డుదారులు సకాలంలో రేషన్ సరుకులు అందుకోలేక తీవ్రఇబ్బంది పడుతున్నారన్నారు. ఈపరిస్థితుల్లో డీలర్లు లేనిచోట ప్రభుత్వ సిబ్బంది రేషన్ బియ్యం పంపిణీ చేస్తుండడంతో తూకాల్లో తేడాలు వస్తుండడమేగాక సకాలంలో రేషన్ సరుకులు ప్రజలు తెచ్చుకోలేక పోతున్నా మని ఆవేదన చెందుతున్నారన్నారు. అదేవిధంగా మండల



వ్యాప్తంగా 54 డీలర్లు ఉండగా 30 మందికి మాత్రమే డీలర్లును ఏర్పాటు చేశారని వారికికూడా బయోమెట్రిక్ వేసే అవకాశం లేక ఇప్పటికీ గత ప్రభుత్వంలో నియమించిన ఎండియులకు మాత్రమే వేలిముద్రలు వేసే అవకాశం ఉండడంతో డీలర్లు సకాలంలో బియ్యం పంపిణీ చేయలేకపోతున్నారని పేర్కొన్నారు. దీనికి తోడు సంబంధిత అధికారులు డీలర్లకు నిర్ణయించిన ప్రకారం తూకాలు ఇవ్వకుండా ప్యాకెట్ కు రెండు నుంచి మూడు కేజీలు తక్కువ ఇస్తున్నారని డీలర్లు ఆవేదన చెందుతున్నారనితహసిల్దార్ దృష్టికి తెచ్చారు. కాగా డీలర్లకు కమిషన్ కూడా ఇవ్వక పోవడంతో ఇదే అదునుగా డీలర్లు కూడా కార్డుదారులకు మూడు నుంచి నాలుగు కేజీలు తక్కువ తూకం ఇస్తుండ డంతో అన్ని విధాల రేషన్ కార్డుదారులు నష్టపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే మండలంలో ఖాళీగా ఉన్న 24 డీలర్ పోస్టులను భర్తీ చేయ డమే గాక గత ప్రభుత్వంలో నియమించిన ఎండియులను తొలగించి రేషన్ డీలర్లకు వేలిముద్ర వేసుకునే అవకాశం కల్పించి బియ్యం పంపిణీ చేసుకునే విధంగా చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు, మండల వ్యాప్తంగా కార్డుదారులు ఎవరు నష్టపోకుండా సకాలంలో రేషన్ సరుకులు తెచ్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి త్వరలోనే పెద్దఎత్తున ధర్నా కార్య క్రమం నిర్వహిస్తామని సిపిఐ నాయకులు చల్ల శ్రీనివా సులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు దాబాకిష్ట, తిప్పయ్య, తుమ్మల చిన్నప్ప, రాధా కృష్ణ, చెన్నప్ప, ప్రసాద్ నాయక్, వెంకటరాముడు, లక్ష్మీ నారాయణ, ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ అసెంబ్లీకి రావాలంటే భయం ఎందుకు

### అసెంబ్లీకి వస్తే నువ్వు చేసిన తప్పులను ప్రశ్నిస్తారా అని రాలేదా అసెంబ్లీకి వెళ్ళనప్పుడు శాసనసభ్యత్వానికి రాజీనామా చేయాలి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి , పులివెందుల శాసనసభ సభ్యుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లాలంటే భయం ఎందుకు, అసెంబ్లీ కొస్తే తను చేసిన తప్పులను ప్రశ్నిస్తారని రాలేదా, అసెంబ్లీకి వెళ్ళినప్పుడు శాసన సభ్యత్వానికి రాజీనామా చేయాలని శాసన మండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అన్ని కార్యాలయాల ముందు ధర్నా చేయాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని రామగోపాల్ రెడ్డి ఎద్దేవా చేశారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలను ఎవరినైనా పట్టించుకున్నారా, కనీసం ప్రజలతో మాట్లాడారా అని వైయస్ జగన్ ను ప్రశ్నించారు. ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో పులివెందుల పట్టణంలో అన్ని పనులు పెండింగ్లో ఉన్నాయని మెడికల్ కళాశాల, పట్టణంలో వీధిలైట్లు, త్రాగునీ రు, డ్రైనేజ్ పనులు జరగక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నా రు. ప్రజలు పడుతున్న సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నించడానికి అయిన అసెంబ్లీకి రావాలని లేని పక్షంలో జగన్ ఇంటి ముందు ప్రజలు ధర్నా చేయ డానికి సిద్ధంగా ఉన్నారన్నారు చేతగాని దద్దమ్మ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పంటల బీమా ను భ్రష్టు పట్టించింది వైసీపీ ప్రభు త్వమేనన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన టువంటి సూపర్




సిక్స్ పథకాలను తప్పకుండా అములు చేస్తామన్నారు. అలాగే వైకాపా పాలనలో విద్యుత్ చార్జీలు 9సార్లు పెంచి ప్రజల నెత్తిన భారాన్ని ఉంచిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఒక్క రూపా యి అయినా ఫీజు రిమెంబర్ మెంట్ చెల్లించారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేని ఫెస్టోలో చెప్పినట్లు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందన్నారు, త్వరలో నే అమ్మకు వందనం పథకాన్ని కూడా అమలు చేస్తామన్నారు. పాడా ద్వారా పులివెందు లలో వందల కోట్లు ఖర్చు చేసిన అభివృద్ధి మాత్రం జరగలేదన్నారు. సుందరీకరణ పేరుతో మీరు చేసిన పాపాలు పులివెందుల ప్రజలకు శాపాలుగా మారాయి అన్నారు తాను శాసనమండలి సభ్యుని గా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల సమస్యలను గాలికి వదిలేసి తిరుగుతున్నారన్నారు. పులివెం దుల ప్రజలు కూడా పార్టీలకు అతీతంగా సమస్యల కోసం పోరాడు కలిసికట్టుగా పోరాడదాం అని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మైసూర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు

### బిఎస్.రమణారెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

రాయచోటి పట్టణంలోని కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఇజాజ్ అహమ్మద్ మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కడప జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు బి.ఎస్.రమణారెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇజాజ్ అహ్మద్ గుండె పోటుతో మరణించాడని ప్రధానోపాధ్యాయుడు చెప్తుండగా మృతుని భార్య తన భర్తను విద్యార్థులు దాడి చేసి చంపేశారని ప్రకటించడం అనుమానాలకు తావిస్తోందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి సమగ్ర విచారణ జరిపి దోషులను చట్ట ప్రకారము కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. విద్యార్థులలో పెరిగిపోతున్న క్రమశిక్షణ లోపాన్ని సరిదిద్దేందుకు, విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడానికి పాఠశాలల్లో అమలయ్యే విధంగా ఒక ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలని బిఎస్. రమణారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677